3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక తెలుగు


# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు


తెలంగాణలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | బుధవారం 18 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 321/ పేజీలు : 8 / వెల : రూ.5/-

# అప్పులపై అమీతుమీ

- వాదప్రతివాదాలతో దద్దరిల్లిన శాసనసభ
- భట్టి విక్రమార్క, హరీశ్‌రావుల సవాళ్లు, ప్రతిసవాళ్లు
- ఏడాదిలోనే ప్రభుత్వం రూ.1.27 లక్షల కోట్ల
- అప్పు తీసుకుందని హరీశ్ ధ్వజం
- దీనిపై సభలో సమగ్రంగా చర్చించాలని డిమాండ్
- ఆయన వాదనలను తోసిపుచ్చిన భట్టి
- రూ.52 వేల కోట్ల రుణమే తీసుకున్నామని వెల్లడి
- ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటలేదని స్పష్టీకరణ



**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డును 30 ఏళ్లకు భారాస హయాంలో లీజుకు ఇచ్చి సొమ్ము చేసుకున్నారు. వారి తరహాలోనే మేం కూడా కమర్షియల్ ట్యాక్స్ వసూళ్లను, మరి కొన్నింటిని 30 సంవత్సరాలకు అదానీ, అంబానీలకు అప్పగిస్తే తర్వాత వచ్చే ప్రభుత్వాలు ఎలా మనుగడ సాగిస్తాయి? ప్రజలు ఎన్నిసార్లు తిరస్కరించినా వారిలో మార్పు రావడం లేదు. అప్పులు, ఆస్తుల విషయంలో చర్చించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. హరీశ్‌రావు సవాల్‌ను స్వీకరిస్తున్నాను.

**శాసనసభలో భట్టి విక్రమార్క**

రాష్ట్ర అప్పులు, పెండింగు బిల్లులపై శాసనసభలో మంగళవారం ఆర్థికశాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, భారాస సభ్యుడు హరీశ్‌రావుల మధ్య వాడీవేడీ చర్చ నడిచింది. సవాళ్లు, ప్రతి సవాళ్లతో శాసనసభ దద్దరిల్లింది. రాష్ట్రంలో ఎఫ్ఆర్‌బీఎం, దాని కిందికి రాని రుణాల స్థితిపై భారాస సభ్యులు అడిగిన ప్రశ్నపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాదప్రతివాదాలు చోటు చేసుకున్నాయి. అప్పులతో పాటు బీఏసీ సమావేశానికి సంబంధించిన అంశాలు, సభాహక్కుల ఉల్లంఘన తీర్మానం, ఉచిత విద్యుత్ తదితర అంశాలపై మాటల యుద్ధం నడిచింది. హరీశ్‌రావు, ఇతర సభ్యుల ప్రశ్నలను సభాపతి చదువుతున్న సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సభలో లేరు. దీనిపై

..2వ పేజీలో

## తిరుమలలో ఐదు డ్యామ్‌ల
# భద్రతపై దృష్టి

- జలవనరుల శాఖ ఆధీనంలోకి ఆ డ్యామ్‌లు
- కేంద్ర జలసంఘం డైరెక్టర్ సిఫారసులు
- భక్తుల భవిష్యత్తు నీటి అవసరాలపైనా పరిశీలన

2






## కాకినాడ పోర్టులో 1,320 టన్నుల
# పీడీఎస్ బియ్యం గుర్తించాం: కలెక్టర్

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును పరిశీలించిన తర్వాత అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది.**

**కాకినాడ:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును పరిశీలించిన తర్వాత అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. స్టెల్లా నౌక ద్వారా పీడీఎస్ బియ్యం విదేశాలకు తరలిస్తున్నారన్న సమాచారంతో గత నెల 29న పవన్ కల్యాణ్, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా అధికారులతో కలిసి నౌకను పరిశీలించారు. ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో అధికారులు రంగంలోకి దిగారు. కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంపై మంగళవారం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. "నవంబరు 29న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్టెల్లా షిప్‌ను పరిశీలించిన తర్వాత ఐదు విభాగాల అధికారులు బృందంగా ఏర్పడి 12గంటల పాటు స్టెల్లా షిప్‌లోని 5 కంపార్ట్‌మెంట్లలో తనిఖీలు నిర్వహించి 12శాంపిల్స్ సేకరించారు. షిప్‌లో దాదాపు 4వేల టన్నుల బియ్యం ఉన్నాయి. వాటిలో 1,320 టన్నుల పీడీఎస్ బియ్యం ఉన్నట్టు నిర్ధరించాం.

..2వ పేజీలో



మీరే మంగళగిరి ఎయిమ్స్ అంబాసిడర్లు...
"అందరికీ సంపూర్ణ ఆరోగ్యం.. సంరక్షణ' స్ఫూర్తితో మంగళగిరి ఎయిమ్స్ ఏర్పడింది. ఈ ఎయిమ్స్‌కు మొదటి బ్యాచ్ విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు. వీరికి నా శుభాకాంక్షలు. వైద్య వృత్తిలో మహిళల భాగస్వామ్యం, కృషి ప్రశంసనీయం. యువ వైద్యుల్లో మూడో వంతు మహిళలున్నారు. భారత్ అభివృద్ధి చెందిన సమాజంగా మారుతోందనడానికి అన్ని రంగాల్లోనూ మహిళల రాణింపే బలమైన రుజువు. జీవితం, ఆరోగ్యం పరస్పరం ముడిపడి ఉంటాయి. దేశ ప్రజలంతా ఆరోగ్యవంతులుగా ఉండాలి. ఇందుకు యోగా, ప్రాణాయామం చేయాలి. సమయం, పరిస్థితులను బట్టి మన జీవనశైలి మార్చుకోవాల'ని రాష్ట్రపతి సూచించారు. సైటోజెనిటిక్స్ ల్యాబ్ ఏర్పాటులో దేశంలో మంగళగిరి ఎయిమ్స్ రెండో స్థానంలో ఉందని ప్రశంసించారు.

## సేవా దృక్పథంతోనే..
# వైద్య వృత్తికి గౌరవం



- ప్రజలు యోగా, ప్రాణాయామం చేయాలి
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పిలుపు
- ఘనంగా మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవం
- మరో 10 ఎకరాల కేటాయింపునకు సిద్ధం
- ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి:** మానవాళికి సేవ చేసేందుకు వైద్య వృత్తిలోకి ప్రవేశించిన మీరు.. అందుకు సార్థకత చేకూర్చాలని యువ వైద్యులకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పిలుపునిచ్చారు. రోగులకు ఉత్తమ సేవలు అందించడం ద్వారా వైద్య వృత్తికి గౌరవాన్ని తేవాలని సూచించారు. మంగళగిరిలోని 'ఎయిమ్స్' ప్రథమ స్నాతకోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ముర్ము తన ప్రసంగ ప్రారంభానికి ముందు మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామిని గుర్తుచేసుకున్నారు. దేశప్రజలపై స్వామివారి అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. 'వైద్యవృత్తిలోకి ప్రవేశించిన విద్యార్థులు గౌరవం, అభ్యసనం, పరిశోధన రంగాలపై దృష్టిపెట్టాలి. వీటిలో దేనికి ప్రాధాన్యమివ్వాలన్న ఆలోచన వస్తే, రోగులకు అందించే ఉత్తమ వైద్యసేవలతో మీ వృత్తికి కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయని గుర్తించాలి. సేవాస్ఫూర్తి, నిత్య అభ్యాసన, నూతన ఆవిష్కరణలపై ఆకాంక్ష ఉంటే కచ్చితంగా సమాజంలో విజయం, గౌరవం దక్కుతాయి' అని ఉద్ఘాటించారు. 'యువ వైద్యులు గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంత ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలి. అంతా సమష్టిగా పనిచేసి ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మిద్దాం. మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్‌తో అందరికీ ఉపయోగపడే సేవలు అందుబాటులోకి తేవాలి. మన వైద్యులు భారత్‌ను ప్రపంచ పటంలో అత్యున్నత స్థాయి వైద్యసేవల స్థానంగా నిలిపారు. వారి సేవలు మరవలేనివి. ప్రతి డాక్టర్ సేవకే తొలి ప్రాధాన్యమివ్వాలి' అని రాష్ట్రపతి ఉద్బోధించారు.

**మూత్రపిండాల మార్పిడి కూడా చేస్తాం...** కేంద్ర ఆయుష్, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ మాట్లాడుతూ మూత్రపిండాల మార్పిడి వంటి అత్యాధునిక సేవలు మంగళగిరి ఎయిమ్స్‌లో అందుబాటులోకి రాబోతున్నాయని చెప్పారు. ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మధుబానందకర్ తన ప్రసంగంలో ఎయిమ్స్ ప్రస్థానాన్ని వివరించారు. ట్రామా వైద్య సేవలు మెరుగుపరిచేందుకు జాతీయ రహదారికి దగ్గర్లో పది ఎకరాల స్థలాన్ని వెంటనే అప్పగించాలని కోరారు. వేదికపై రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, ఐటీ మంత్రి నారా లోకేశ్ ఆసీనులయ్యారు.

**ఇక్కడ చదవాలనిపిస్తోంది: సీఎం చంద్రబాబు**

ఎయిమ్స్ డైరెక్టర్ కోరిన మేరకు ఇప్పటివరకు ఇచ్చిన 183.11 ఎకరాల స్థలానికి అదనంగా 10 ఎకరాలు వారు కోరుకున్న చోట కేటాయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 'రాష్ట్ర విభజన అనంతరం ఎయిమ్స్ ఏర్పాటుకు మంగళగిరిలో విలువైన స్థలాన్ని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించాం. ఇప్పటివరకు రూ.1,618 కోట్లు వెచ్చించి, అత్యాధునిక నిర్మాణాలు చేపట్టారు. రూ.10తోనే ఇక్కడ వైద్యం అందుతుంది. మంగళగిరి ఎయిమ్స్ జాతీయ స్థాయిలో 8వ స్థానంలో ఉంది. ఒకటో స్థానంలోనికి రావాలని ఆకాంక్షిస్తున్నా. ఇక్కడి వాతావరణం చూస్తుంటే, నాకూ చదువుకోవాలని ఉంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైద్య విద్యార్థులు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేపథ్యాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. 'కొలనుకొండలో రీసెర్చ్ బ్లాక్- స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్,

..2వ పేజీలో

# సేవా దృక్పథంతోనే వైద్య వృత్తికి గౌరవం

**(మొదటిపేజి తరువాయి)** ఐఐటీ- ఎయిమ్స్ జాయింట్ మెడ్‌ట్రానిక్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. 'మెడికల్' అనేది ఇప్పుడు 'మెడ్‌టెక్'గా మారిపోయింది. డీప్‌టెక్‌ను మెడికల్‌లోనూ అమలు చేయాలనుకుంటున్నా మ'ని చంద్రబాబు వివరించారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి మంత్రి లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని, ఎయిమ్స్ అభివృద్ధిలో అతనికీ బాధ్యత ఉందని గుర్తుచేశారు.

**ఘన స్వాగతం... రాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మంగళవారం ఉదయం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. ఢిల్లీ నుంచి వాయుసేన విమానంలో ఉదయం 11.20 గంటలకు విమానాశ్రయం చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఇతర ఉన్నతాధికారులు, గన్నవరం ఎమ్మెల్యే వై.వెంకట్రావు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి రోడ్డు మార్గంలో మంగళగిరి ఎయిమ్స్‌కు వెళ్లారు. తిరిగి సాయంత్రం 3.40 గంటలకు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. రాష్ట్రపతికి గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి గుమ్మడి సంధ్యారాణి, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు వీడ్కోలు పలికారు.

**ఉట్టిపడిన స్థానికత...రాష్ట్రపతి ముర్ముతో వైద్య విద్యలో ప్రతిభ చూపిన ఎయిమ్స్ విద్యార్థులు లియా అజీ, సుప్రభ, అతీరా, దివ్యాంశు**

ఈ వేడుక ఆద్యంతం తెలుగుదనం ఉట్టిపడింది. స్థానిక సంప్రదాయాలు ప్రతిబింబించాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ముఖ్యమంత్రి శాలువతో సన్మానించి, తిరుమల శ్రీవారి ప్రతిమను జ్ఞాపికగా అందజేశారు. వైద్య విద్యార్థులతో పాటు అధ్యాపకులు కలంకారీ ప్రింటింగ్‌తో కూడిన మంగళగిరి చేనేత వస్త్రాలు ధరించారు. 'మన తెలుగు రత్నాలు' పేరిట ప్రముఖుల చిత్రపటాలను వేదికపై ప్రదర్శించారు. ఎంబీబీఎస్ తొలి బ్యాచ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్రపతి బంగారు పతకాలు ప్రదానం చేశారు. 49 మంది విద్యార్థులకు డిగ్రీలు అందజేశారు. పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించింది. రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, గుమ్మిడి సంధ్యారాణి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, డీజీపీ ద్వారకాతిరుమలరావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

తెలంగాణలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన..

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు..

**తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన కొనసాగుతోంది. ఈనెల 21వరకూ హైదరాబాద్‌లోని పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటారు ముర్ము. శీతాకాల విడిదిలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహిస్తారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.**



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో పర్యటిస్తున్నారు. శీతాకాల విడిదిలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చారు. హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి సీతక్క, సీఎస్ శాంతికుమారి ఘన స్వాగతం పలికారు. ఈ నెల 21 వరకు హైదరాబాద్‌లోనే ఉంటారు రాష్ట్రపతి. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈ నెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, పౌరులు హాజరవుతారు. ఈ నెల20న సికింద్రాబాద్‌లోని డిఫెన్స్ మేనేజ్‌మెంట్ కాలేజీని రాష్ట్రపతి సందర్శించనున్నారు. డిఫెన్స్ మేనేజ్‌మెంట్ కళాశాలకు రాష్ట్రపతి స్కాలర్స్ అవార్డును రాష్ట్రపతి ప్రధానం చేయనున్నారు. 21న ఉదయం 10 గంటలకు చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీని రాష్ట్రపతి సందర్శిస్తారు. కోటి మహిళా కాలేజీ శతాబ్ది ఉత్సవాల వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీ వెళ్తారు. రాష్ట్రపతి రాకతో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. కాగా.. మంగళవారం ఏపీలో పర్యటించారు రాష్ట్రపతి ముర్ము. ఢిల్లీ నుంచి విజయవాడ చేరుకున్న రాష్ట్రపతి.. అనంతరం ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ గవర్నర్, సీఎం చంద్రబాబు, మంత్రులు,పలువురు అధికారులు పాల్గోన్నారు. 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు రాష్ట్రపతి. యువ వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ముర్ము. జాతి సమ్మిళిత ఆరోగ్య సంరక్షణలో యువ వైద్యులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రపతికి విమానాశ్రయంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ఉన్నతాధికారులు వీడ్కోలు పలికారు.

## 6 నెలల్లో.. 10లక్షల మంది సిరియన్లు స్వదేశానికి..

బషర్ అల్-అసద్ ప్రభుత్వం పతనం తర్వాత విదేశాల్లో ఉన్న సిరియన్లు స్వదేశం వైపు చూస్తున్నారు. ఈ క్రమంలో వచ్చే ఆరు నెలల్లో దాదాపు 10లక్షల మంది సిరియన్ శరణార్థులు స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి శరణార్థి విభాగం అంచనా వేసింది. ఇదే సమయంలో స్వదేశానికి పంపించేలా వారిపై ప్రభుత్వాలు ఒత్తిడి తేవద్దని ఆయా దేశాలకు విజ్ఞప్తి చేసింది. "వచ్చే జనవరి నుంచి జూన్ వరకు దాదాపు 10లక్షల మంది సిరియన్లు స్వదేశానికి తిరిగివచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాం. దీంతో భారీ స్థాయిలో మానవతా సాయం అవసరమవుతుంది. ఇందుకోసం దాతల సాయం కోరుతున్నాం. ఇదే సమాచారాన్ని వారితో పంచుకున్నాం" అని ఐరాస శరణార్థి విభాగం ప్రాంతీయ డైరెక్టర్ రెమా జామస్ ఇమ్‌సేస్ పేర్కొన్నారు. సిరియన్ల శరణార్థి దరఖాస్తులను కొన్ని దేశాలు స్తంభింపజేయడంపై స్పందించిన ఆమె.. ఆశ్రయం పొందుతున్న వారు స్వదేశానికి తిరిగి వెళ్లడంపై ఆతిథ్య దేశాలు ఒత్తిడి చేయవద్దన్నారు.

ఓరి వీడి యేషాలో.. హోంమంత్రి మనిషినని TTD సిబ్బందికే

## పంగనామాలు!

స్కెచ్ మామూలుగా లేదుగా...

**తిరుమల తిరుపతి దేశస్థానానికి నిత్యం లక్షలాది మంది భక్తులు శ్రీవారి దర్శనానికి బారులు తీరి గంటల తరబడి లైన్లలో వేచి ఉండి చివారకరికి దర్శనం చేసుకుని వెళ్తుంటారు. అయితే కొందరు ప్రముఖులు మాత్రం వీఐపీ టికెట్ల ద్వారా త్వరగా దర్శనం ముగించుకుంటారు. ఓ కేటుగాడు అధికారుల కళ్లుగప్పి సాధారణ భక్తులకు వీఐపీ టికెట్లను సంతలో కూరగాయలు అమ్మినట్లు అమ్మి కటకటాల పాలయ్యాడు..**

**తిరుపతి :** తిరుమల శ్రీవారి దర్శనానికి ఓ ప్రబుద్ధుడు ఆడిన నాటకం బాగా రక్తికట్టింది. కానీ చివరికి దొరికిపోయి కటకటాల పాలయ్యాడు. ఏకంగా హోంమంత్రి ఫొటోను



ఉపయోగించి టీటీడీ అధికారులను సైతం పలుమార్లు బోల్తా కొట్టించాడు. భక్తులకు వీఐపీ పాస్‌లను సంతలో కూరగాయలు అమ్మినట్లు అమ్మి.. భక్తుల నుంచి డబ్బులు దండుకోసాగాడు. తీరా అధికారులు ఆరా తీయడంతో అసలు బండారం బయటపడింది. దీంతో టీటీడీ పోలీసులు సదరు నకిలీ వ్యక్తిని సోమవారం అరెస్ట్ చేసి జైలుకు పంపారు. నిందితుడిని బెంగళూరులోని యలహంకకు చెందిన మారుతీ పవార్‌గా గుర్తించారు. నిందితుడు గత కొన్ని నెలలుగా ఈ మోసానికి పాల్పడుతున్నట్లు తుమకూరు పోలీసు సూపరింటెండెంట్ కేవీ అశోక్ తెలిపారు. తిరుపతి దేవస్థానానికి వీఐపీ పాస్ గురించి ఆరా తీస్తూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఫోన్ రావడంతో స్పెషల్ డ్యూటీ అధికారి కె నాగన్నకు అనుమానం వచ్చింది. నిందితులు గతంలోనూ పలుమార్లు సీఎం కార్యాలయం నుంచి వీఐపీ పాస్‌లు కోరారని, అయితే ఈసారి తనకు ఫోన్ చేసి వివరణ కోరగా మోసం బయటపడిందని తెలిపారు. నిందితులు హోంమంత్రి చిత్రాన్ని తమ వాట్సాప్ డిస్‌ప్లే ఇమేజ్‌గా పెట్టుకుని, హోంమంత్రి మనిషిగా నటిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సంప్రదించారని ఆయన తెలిపారు. ఆలయానికి వీఐపీ పాస్‌లు పొందేందుకు సీఎం కార్యాలయానికి వాట్సాప్ ద్వారా మంత్రి సంతకాలతో కూడిన నకిలీ లెటర్‌హెడ్‌లను సైతం పంపినట్లు తెలిపారు. ఇలా వచ్చిన పాస్‌లతో ఆలయానికి వచ్చే భక్తుల నుంచి నిందితులు రూ.6 వేల నుంచి రూ. పది వేల వరకు వసూలు చేశారని ఆయన తెలిపారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు వీఐపీ పాస్‌లు జారీ చేసి డబ్బు వసూలు చేస్తూ నెలల తరబడి మోసాలకు పాల్పడినట్లు తెలిపారు. టీటీడీ అధికారి నాగన్న ఫిర్యాదుతో నిందితుడు మారుతీ పవార్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అంతేకాకుండా మోసం బయటపడటంతో మారుతి తనను బెదిరించాడని, ఈ విషయం బయటపెడితే చంపేస్తానని నాగన్న తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇలా చేయమని హోం శాఖ మంత్రే తనకు చెప్పాడని నోటికొచ్చిన అబద్ధాలన్నీ చెప్పాడు. ఈ విషయం బయటపెట్టకుండా ఉండేందుకు తనకు రూ. 2 లక్షల లంచం ఆఫర్ చేశాడని, తన మాట వినకుంటే నాగన్నను జైలుకు పంపుతానని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు .

# తిరుమలలో ఐదు డ్యామ్‌ల భద్రతపై దృష్టి

జలవనరుల శాఖ ఆధీనంలోకి ఆ డ్యామ్‌లు... కేంద్ర జలసంఘం డైరెక్టర్ సిఫారసులు...భక్తుల భవిష్యత్తు నీటి అవసరాలపైనా పరిశీలన

**నిత్యం వేల మంది భక్తులు సందర్శించే తిరుమలలో... శేషాచలం కొండల్లో ఉన్న ఐదు డ్యామ్‌ల భద్రతపై ప్రభుత్వం దృష్టి సారించింది.**

**అమరావతి :** నిత్యం వేల మంది భక్తులు సందర్శించే తిరుమలలో... శేషాచలం కొండల్లో ఉన్న ఐదు డ్యామ్‌ల భద్రతపై ప్రభుత్వం దృష్టి సారించింది. భవిష్యత్తులో భక్తుల పెరుగుదలకు తగ్గట్టుగా నీటి అవసరాలు తీర్చేందుకు నిల్వ సామర్థ్యం ఎలా పెంచాలన్నదానిపై కూడా కసరత్తు చేస్తోంది. కేంద్ర జలసంఘం ఆదేశాల మేరకు ఈ డ్యామ్‌ల భద్రతకు సంబంధించిన పనులు చేపట్టబోతున్నారు. తిరుమల కొండల్లో గోగర్భం, పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపు ధార డ్యామ్‌లు ఉన్నాయి. ఏళ్ల తరబడి తిరుమల తిరుపతి దేవస్థానమే వీటిని నిర్వహిస్తోంది. ఇప్పుడు వీటి నిర్వహణ, భద్రత బాధ్యతలను ప్రభుత్వం జల వనరులశాఖకు అప్పగించనుంది. కేంద్ర జలసంఘానికి చెందిన డ్యాం భద్రతా విభాగం డైరెక్టర్ సరబ్‌జిత్ భక్షి మే నెలలో ఈ డ్యామ్‌లను సందర్శించి వాటి భద్రతపై నివేదిక సమర్పించారు. జాతీయ డ్యాం భద్రతా అథారిటీ వీటిని భారీ డ్యామ్‌లకు సంబంధించిన జాతీయ రిజిష్టర్‌లో నమోదు చేసింది. ఫలితంగా ధర్మ పోర్టల్‌లో (డ్యాం హెల్త్ అండ్ రీహేబిలిటేషన్ మానిటరింగ్ అప్లికేషన్)ఈ డ్యామ్‌ల సమాచారం ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వీటిని జల వనరులశాఖ ఆధీనంలోకి తీసుకురానున్నారు. ఇందుకు తిరుమలలో రెండు సబ్ డివిజన్లను ఏర్పాటు చేయాలని జల వనరులశాఖ ప్రతిపాదిస్తోంది. డ్యామ్‌ల భద్రత, నీటి నిల్వ పెంపు పనులకు తితిదే నిధులు వెచ్చించే ఆస్కారం ఉంది. తాజాగా రాష్ట్ర



డ్యామ్‌ల భద్రతా అధికారి, ఆకృతుల విభాగం చీఫ్ ఇంజినీర్ రత్నకుమార్, తిరుపతి చీఫ్ ఇంజినీర్ ఎం.మల్లికార్జున్‌రెడ్డి, ఇతర అధికారులు తిరుమలలోని ఈ డ్యామ్‌లను పరిశీలించి వాటి తాజా స్థితిగతులు, భద్రతపై ఒక నివేదికను సిద్ధం చేశారు. ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోబోతున్నారు. తిరుమల శ్రీనివాసుని దర్శనార్థం ప్రస్తుతం రోజూ సగటున 80 వేల మంది భక్తులు వస్తుంటారు. రానున్న కాలంలో ఈ సంఖ్య 1,25,000కు చేరుతుందని అంచనా. తిరుమలలో ఇప్పుడున్న ఐదు జలాశయాల నీటి నిల్వ సామర్థ్యం 0.229 టీఎంసీలు. భక్తుల రద్దీ పెరుగుతుండటంతో వారి నీటి అవసరాలు తీర్చేందుకూ దృష్టి సారించాల్సి ఉంది. ఇందుకు ఇక్కడి జలాశయాల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని భావిస్తున్నారు. ఇందుకు పసుపుధార, కుమారధార జలాశయాల్లో అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఒక ఏజెన్సీకి అప్పజెప్పి అధ్యయనం చేయించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. మరో వైపు గాలేరు నగరి సుజల స్రవంతి పథకం రెండో దశ కింద బాలాజీ జలాశయం, మల్లెమడుగు జలాశయాలు నిర్మించే ప్రతిపాదన ఉంది. ఒక్కో జలాశయంలో ఒక్కో టీఎంసీ నీటిని నిల్వ చేసే ప్రణాళిక ఉంది. ప్రస్తుతం ఉన్న తిరుమల డ్యాంల సామర్థ్యం మేరకే మరో 0.25 టీఎంసీల వరకు నీటిని నిల్వ చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. కుమారధారలో పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 898.240 మీటర్లు. ఇక్కడ గరిష్ఠంగా 900.24 మీటర్ల వరకు నీటిని నిల్వ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం తితిదే పూర్తి రిజర్వాయర్ స్థాయికే నీటిని నిల్వ చేస్తోంది. జల వనరులశాఖ అధికారులు వీటిని తనిఖీ చేసి నీటి నిల్వ సామర్థ్యాన్ని మరింత పెంచవచ్చనే అభిప్రాయానికి వచ్చారు. పూర్తి నిల్వ సామర్థ్యానికి, గరిష్ఠంగా నీటిని నిల్వ చేసే సామర్థ్యానికీ మధ్య 2 మీటర్ల తేడా ఉంది. మరో మీటరు ఎత్తుకు నీటిని నిల్వ చేసినా మరో 0.25 టీఎంసీలను నిల్వ చేసే అవకాశం ఉంది. ఇందుకు గేట్లు ఎత్తు కొంత మేర పెంచితే సరిపోతుంది. కొంత లీకేజీ సమస్యలు ఉన్నాయి. వాటిని సరిదిద్దాల్సి ఉంది. పైగా ఇక్కడ నీటిని ఎత్తిపోసేలా ఐదు దశల ఎత్తిపోతల పథకం ఎల్ అండ్ టీ సంస్థ ఎప్పుడో నిర్మించింది ఉంది. ఇక్కడి నుంచి నీటిని సరఫరా చేయడమూ సులభమే అని చెబుతున్నారు. వివరాలతో నివేదికను ప్రభుత్వానికి పంపి జలవనరులశాఖ చర్యలు తీసుకోనుంది.

# అప్పులపై అమీతుమీ

**(మొదటిపేజి తరువాయి)** మాజీ మంత్రి హరీశ్‌రావు లేచి నిరసన తెలిపారు. 'గత 21 ఏళ్లుగా నేను సభలో ఉన్నాను. మంత్రిగా పనిచేశాను. ప్రతిపక్షంలో ఉన్నాను. స్పీకర్ ప్రశ్న చదివినప్పుడు మంత్రి సీట్లో లేకపోయిన సందర్భం ఇదొక్కటే. సభలో ప్రశ్నోత్తరాలు ఉన్నప్పుడు భట్టివిక్రమార్క లేకపోవడం దురదృష్టకరం" అని పేర్కొన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ కేసీఆర్ ఎక్కడని ప్రశ్నించారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేయవద్దని, భట్టి వస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఇంతలో



భట్టివిక్రమార్క రావడంతో ప్రశ్నోత్తరాలు మొదలయ్యాయి. భట్టి మాట్లాడుతూ.. "గత ఏడాది డిసెంబరు నుంచి ఈ ఏడాది నవంబరు వరకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,277.71 కోట్లు కాగా.. డ్రా చేసినవి రూ.51,891.44 కోట్లు. 2023 డిసెంబరు నుంచి 2024 నవంబరు 30 వరకు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బీఎం రుణాలు రూ.52,118 కోట్లు. ఇదే సమయంలో కార్పొరేషన్లు, ఎస్‌పీవీలు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బీఎంయేతర రుణాలు రూ.61,991.14 కోట్లు" అని వివరించారు.

**ఏడాదిలోనే రూ.1.27 లక్షల కోట్ల అప్పు: హరీశ్‌రావు**

సభ్యులు అడిగిన ప్రశ్నకు భట్టి సమాధానం ఇచ్చిన అనంతరం హరీశ్‌రావు మాట్లాడారు. "రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం కింద తీసుకున్న అప్పులు రూ.51,277 కోట్లు. ఈరోజు ఉదయం ఆర్బీఐ నివేదిక తీసుకున్నాను. ఈరోజు వరకు కలిపితే ఇంకో రూ.4 వేల కోట్లు పెరిగింది. అంటే ఎఫ్ఆర్‌బీఎం కింద రూ.55,277 కోట్లు తీసుకున్నట్లు నివేదికలో ఉంది. కార్పొరేషన్ గ్యారంటీల కింద రూ.61,991 కోట్లు తీసుకున్నారు. మరో రూ.10,099 కోట్లు గ్యారంటీలు లేకుండా తీసుకున్నారు. మొత్తంగా ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.1,27,367 కోట్లు. ఇలాగే కొనసాగితే ఐదేళ్లలో రూ.6,36,835 కోట్లవుతుంది. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4,17,496 కోట్లు మాత్రమే. భారాస పాలనపై కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో విడుదల చేసిన శ్వేతపత్రంలో రూ.6,71,757 కోట్లు తీసుకున్నారని పేర్కొన్నారు. బహిరంగ సభల్లో ముఖ్యమంత్రి, మంత్రులు రూ.7 లక్షల కోట్లని అంటున్నారు. ఈరోజు మీరు రూ.7,11,911 కోట్ల అప్పు చేశారని అన్నారు. గోరంతను కొండంత చేసి గోబెల్స్ ప్రచారం చేస్తూ అవాస్తవాలు చెప్పారు. నేను సభలో సవాల్ చేస్తున్నా. దీనిపై సమగ్రంగా చర్చించాలి. మా హయాంలో తెచ్చిన అప్పులతో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించాం. భారాస ప్రభుత్వం ఆస్తులను సృష్టించింది. కానీ, కాంగ్రెస్ ఏడాదిలోనే రూ.1.27 లక్షల కోట్ల అప్పు తెచ్చింది. ఇవి ఆర్బీఐ ప్రకటించిన లెక్కలు. ఇంత అప్పు తెచ్చి ఏం చేశారో చెప్పలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఆరు గ్యారంటీలు సహా ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. అప్పులు చేసి.. కమీషన్లు పంచుకున్నారు. పైగా గత ప్రభుత్వం చేసిన అప్పులంటూ దుష్ప్రచారం చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర అప్పులపై గత శాసనసభ సమావేశాల్లో తప్పుడు లెక్కలు ఇచ్చి అసెంబ్లీని తప్పుదోవ పట్టించారని మేం సభాహక్కుల తీర్మానం ఇచ్చాం. దీనిపై చర్చకు అనుమతించాలి" అని హరీశ్‌రావు అన్నారు.

**ఏడాదిలో మేం చేసిన అప్పు రూ.52 వేల కోట్లే: భట్టి**

హరీశ్‌రావు మాట్లాడిన తర్వాత దానిపై భట్టివిక్రమార్క స్పందించారు. "మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.లక్ష కోట్లు అప్పు చేసిందని విపక్షాలు చేసే ప్రచారంలో వాస్తవం లేదు. మేం చేసిన అప్పులు రూ.52 వేల కోట్లు మాత్రమే. భారాస హయాంలోని అప్పులకు వడ్డీ, అసలు కలిపి 11 నెలల్లో రూ.66,000 కోట్లు చెల్లించాం. భారాస సర్కారు రూ.40 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెడితే మేం ఇప్పటికే రూ.14 వేల కోట్లు చెల్లించాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధిని దాటి ఎప్పుడూ అప్పు చేయలేదు. వీలైతే తగ్గించుకుంటూ పోవాలని జాగ్రత్త తీసుకుంటున్నాం. పదేళ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని ఒక సంవత్సరంలో చక్కబెట్టలేం. అందుకే కొంత అప్పు చేస్తున్నాం. భారాస పాలనలో పౌరసరఫరాల శాఖలో రూ.18 వేల కోట్ల బకాయిలు మిగిల్చారు. రైతులకు ఉచిత విద్యుత్తు కాంగ్రెస్ పేటెంట్. 2004లో మా ప్రభుత్వం ప్రారంభించింది. డిస్కంలకు ఎప్పటికప్పుడు బకాయిలు చెల్లించేది. కానీ, గత భారాస ప్రభుత్వం రూ.18 వేల కోట్ల బకాయిలు పెట్టింది. మళ్లీ మేం వచ్చాక ఎప్పటికప్పుడు బకాయిలు చెల్లిస్తున్నాం. ఇప్పటికే రూ.11 వేల కోట్లు చెల్లించాం. కాంట్రాక్టర్లకు గత పాలకులు ప్రతిఏటా పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించేవారు. కానీ వసతిగృహాల్లో ఉండే పేద విద్యార్థుల మెస్‌ఛార్జీలు మాత్రం ఒక్క రూపాయీ పెంచలేదు. సరఫరాదారులు నాసిరకం సరకులు అందించడం.. ఫలితంగా నాణ్యతలేని భోజనం ఇవ్వడంతో పిల్లలు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు.

ఈ దుస్థితిని గమనించి మెస్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్స్ ఛార్జీలను 200 శాతానికి పైగా పెంచాం. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామంటే.. నాపై భారాస సభ్యులు సభాహక్కుల తీర్మానానికి నోటీసు ఇచ్చారు. పేదలకు భృతి ఇవ్వడం తప్పా? వారికి ఇవ్వొద్దని భారాస నేతలు కోరుకుంటున్నారా? భారాస ప్రభుత్వ హయాంలో శాసనసభలో ఆ పార్టీ నేతలే రూల్స్ బుక్ తయారు చేసుకున్నారు. సోమవారం నిర్వహించిన బీఏసీ సమావేశంలో కాగితాలు పారేసిపోయారు? ఇదేం సంప్రదాయం?" అని భట్టి ప్రశ్నించారు.

**ఒక్క పథకమూ అమలు కావడం లేదు: వేముల ప్రశాంత్‌రెడ్డి, భారాస ఎమ్మెల్యే**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు కావడం లేదు. చిన్న చిన్న పనులకు కూడా బిల్లులు చెల్లించడం లేదు. బాల్కొండ నియోజకవర్గంలో పలు కుల సంఘ భవనాలు, మహిళా భవనాలు, కల్యాణ మండపం, బడులు, గుడులకు బిల్లులు చెల్లించలేదు. ఇది ఒక్క బాల్కొండ నియోజకవర్గ సమస్య కాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేల సమస్య. చిన్న పనుల బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి.

**రాష్ట్రాన్ని మరింత దివాలా తీయించొద్దు**
**ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, భాజపా శాసనసభాపక్ష నేత**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదానికీ ఎడాపెడా అప్పులు చేస్తోంది. ఏడాదిలోనే రూ.1.27 లక్షల కోట్ల అప్పులు చేసింది. 400 ఎకరాల భూమిని టీజీఐఐసీ ద్వారా బ్యాంకులో తనఖా పెట్టి అప్పులు తీసుకుంది. ఎఫ్ఆర్‌బీఎం నుంచి తప్పించుకోవడానికి ఇదో ఎత్తుగడ. ఇన్ని అప్పులు చేసినా ఆరు గ్యారంటీలు అమలు కాలేదు. మళ్లీ, మళ్లీ అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని మరింత దివాలా తీయించొద్దు. హామీల అమలు కోసం ప్రభుత్వంపై మేం అన్నివిధాలా ఒత్తిడి తెస్తాం.

## కాకినాడ పోర్టులో 1,320 టన్నుల పీడీఎస్ బియ్యం గుర్తించాం: కలెక్టర్

**(మొదటిపేజి తరువాయి)** ఈ షిప్ ద్వారా సత్యం బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ బియ్యం ఎగుమతి చేస్తున్నట్టు దర్యాప్తులో తేలింది. వాళ్లు ఎక్కడి నుంచి బియ్యం తీసుకొచ్చారు, ఎక్కడ నిల్వ చేశారనేదానిపై దర్యాప్తు జరుగుతోంది. 1,320 టన్నుల బియ్యాన్ని వెంటనే షిప్ నుంచి అన్‌లోడ్ చేయించి సీజ్ చేస్తాం. కాకినాడ పోర్టులో ఇంకా లోడ్ చేయాల్సిన బియ్యం 12వేల టన్నులు ఉన్నాయి. వాటిలో ఎక్కడా పీడీఎస్ బియ్యం లేవని నిర్ధరించుకున్న తర్వాతే లోడింగ్‌కు అనుమతిస్తాం. కాకినాడ యాంకేజ్ పోర్టు, డీప్‌సీ వాటర్ పోర్టులో కూడా మరో చెక్‌పోస్టు ఏర్పాటు చేశాం. ఒక్క గ్రాము పీడీఎస్ బియ్యం కూడా దేశం దాటకుండా చర్యలు తీసుకుంటాం. షిప్‌ను ఎప్పుడు రిలీజ్ చేయాలనే దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం. నిజాయతీగా బియ్యం వ్యాపారం చేసేవారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. వ్యాపారులు, కూలీలు భయపడాల్సిన అవసరం లేదు" అని కాకినాడ కలెక్టర్ స్పష్టం చేశారు. గిడ్డంగుల్లో రేషన్ బియ్యం అంశంపై 13 సంస్థలపై కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఆయా సంస్థలపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని రైస్ మిల్లులను తనిఖీ చేశామని, 89 మిల్లుల నుంచి రేషన్ బియ్యం సరఫరా అయినట్టు గుర్తించామన్నారు. రేషన్ బియ్యం కాకినాడ పోర్టుకు రాకుండా పలుచోట్ల తనిఖీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

### మామిడి తోటలో అగ్ని ప్రమాదం నష్టపోయిన రైతు వెంకట కొండ కు
# ఉద్యాన శాఖ అధికారులు ఆదుకోవాలి
#### సిపిఎం జిల్లా కార్యదర్శి వి. రాంభూపాల్

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 17 సూర్య న్యూస్ :** బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు గ్రామానికి చెందిన వెంకట కొండ కు చెందిన ఐదు ఎకరాల మామిడి తోటలో



అగ్ని ప్రమాదం జరిగింది ఇది తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప జిల్లా కమిటీ సభ్యులు ఆర్ చంద్రశేఖర్ రెడ్డి మండల రైతు సంఘం నాయకులు టి.సంజీవరెడ్డి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ పూతకు వచ్చిన మామిడి తోట డ్రిప్పు పరికరాలు అగ్నికి దహనమయ్యాయి ఈ ప్రమాదం వల్ల లక్షల రూపాయలు రైతు వెంకట కొండ నష్టపోయారు అని అనేక సంవత్సరాలుగా మామిడి తోటను పెట్టుకొని వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న వెంకట కొండ రైతు తీవ్రంగా నష్టపోయారు రైతు లక్షల రూపాయలు పెట్టి మామిడి తోటను వేసుకొని పంట కాపు వస్తున్న దశలో అగ్నిప్రమాదం జరగడం కోసం లక్షల రూపాయలు నష్టపోయారు. ప్రభుత్వం ఆర్టికల్చర్ హబ్ ద్వారా ఉద్యానవన పంటలను అభివృద్ధి చేస్తూ వారికి అన్ని రకాల ఆదుకుంటామని చెప్పడము తప్ప ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే నష్టపోయిన రైతును ఆదుకున్న దాఖలాలు లేవు. తక్షణం ఉద్యాన శాఖ అధికారులు కొర్రపాడు గ్రామంలోని వెంకట కొండ రైతు వేసిన మామిడి పంట నష్టపోయిన ప్రాంతాన్ని సందర్శించి నష్టపరిహారాన్ని అంచనావేసి సహాయం చేసే చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. అదేవిధంగా డ్రిప్పు పైపులు నూరు శాతం సబ్సిడీతో ఉచితంగా ఇవ్వాలని చేతికొచ్చిన మామిడి తోట పూత దశలో నష్టపోయినా దాన్ని అంచనావేసి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు
# స్వెటర్లు పంపిణీ

**గోరంట్ల డిసెంబర్ 17 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో గల ఎం ఆర్ సి ఆవరణంలోని భవిత కేంద్రంలోని వికలాంగులకు మరియు తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు లయన్స్





క్లబ్ ఆధ్వర్యంలో స్వెటర్లు పంపిణీ చేశారు. మంగళ వారం లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో మండల విద్యాధికారి జాన్ రెడ్డప్ప అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమం లో దాతలు రఘునాథ బాబు, ఎస్ వరలక్ష్మి, లక్ష్మీకాంతమ్మ, రాజేశ్వరి, హైమావతి తండ్రి జ్ఞాపకార్థం అనాధ పిల్లలకు స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ తరఫున ఇలాంటి సేవ కార్యక్రమాలను మరిన్ని కొనసాగించడానికి మా వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక లైన్స్ క్లబ్ అధ్యక్షులు రాజేష్, ట్రెజరర్ దస్తగిరి,నాగరాజు, మరియు సభ్యులు గిరిధర్ గౌడ్, దామోదర్ రెడ్డి,డి కె శ్రీనివాసులు, శ్రీనివాసులు,నర్సరీ సీన, పద్మ రేఖ, జయలక్ష్మి, శివ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్, చాంద్బాషా తదితరులు పాల్గొన్నారు.

### డిస్ట్రిబ్యూటరీ కమిటీ -1 అధ్యక్షులుగా మిక్కిలినేని ప్రసాద్
# ఏకగ్రీవ ఎంపిక

**హొళగుంద డిసెంబర్ 17 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం లోని హొళగుంద హాలహరి మండలాలలోని 5 డబ్ల్యుయుఏ ప్రెసిడెంట్లు ఐదు మంది కలిసి మంగళవారం



స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇరిగేషన్ ఈఈ శైలేశ్వర్ అధ్యక్షతన ఎల్ఎల్సీ చిన్న కాలువ ఏఈ ఈశ్వర్ నేపథ్యంలో ఆదోని డిస్ట్రిబ్యూటరీ కమిటీ 1 ప్రెసిడెంట్ గా మిక్కిలినేని వెంకట శివప్రసాద్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం హాలహర్వి మండలంలోని గూళ్యం డబ్ల్యూ యు ఏ, బొల్లూరు డబ్ల్యూ యు ఏ, హొళగుంద మండలంలోని గజ్జహల్లి డబ్ల్యూ యు ఏ - 3, హొళగుంద డబ్ల్యూ యు ఏ 4 మరియు 5, ప్రెసిడెంట్ అంతా కలిసి ఆదోని డీసీ-1 ప్రెసిడెంట్గా మిక్కిలినేని వెంకట శివప్రసాద్ ను ఏకగ్రీవంగా




ఎన్నుకోవడం జరిగిందని ఈఈ శైలేశ్వర్ అన్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా గూళ్యం పూజారి మల్లన్న మల్లన్నను ఎన్నుకున్నారని ఆయన పేర్కొన్నారు. వారికి ఈఈ శైలేశ్వర్ నియామక పత్రాలను అందజేశారు. డీసీ ప్రెసిడెంట్ గా ఎన్నికైన మిక్కిలినేని వెంకట శివప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఎస్ మల్లన్న లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీసీ ప్రెసిడెంట్ గా ఎంపికైన వారందరూ రైతుల పక్షాన ఉంటూ రైతులకు ఎల్లవేళలా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. డిసి ప్రెసిడెంట్ గా ఎంపికైన మిక్కిలినేని ప్రసాద్ ను, ఉపాధ్యక్షులైన మల్లన్నను ఆలూరు తాలూకా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్, మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్, తెదేపా కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, తెదేపా నాయకులు కొడాలి వేణు, రాఘవ కృష్ణ, విజయ్, బాబి, సతీష్, కిరణ్, మిక్కిలినేని రమేష్, మిక్కిలినేని అయ్యప్ప, మిక్కిలినేని శీను,గోపి, ఎస్.పంపాపతి, అబ్దుల్ సుభాన్, డిఎస్ భాష, మోయిన్, శాలి మహబూబ్ బాషా, అత్తఉర్రహమాన్, ఊలూరు కాడప, రైస్ మిల్ మురళి, బాగోడి రాముడు, తోక వెంకటేష్, ద్వారకానాథ్,వలీ, తదితర తెదేపా నాయకులు పూలమాలలో వేసి ఆయనకు ఘనంగా సత్కరించారు.

**రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటా -** మిక్కిలినేని వెంకట శివప్రసాద్ డి సి -1 ప్రెసిడెంట్ తనపై ఎంతో నమ్మకంతో తనను డీసీ 1 ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నందుకు ఆలూరు నియోజకవర్గం లోని ప్రతి ఒక్క నాయకునికి, రైతన్నలకు పేరుపేరునా ధన్యవాదాలు. అలాగే తమపై ఎంతో నమ్మకంతో తనకు ఇచ్చిన బాధ్యతను నిలబెట్టుకునే ఆయకట్టు రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటాను.

# ఐఎన్ టియుసిలో భారీ చేరికలు
### రికాగ్నైజేడ్ యూనియన్ టిఎన్ టియుసి కి ఎదురుదెబ్బ

**బూర్గంపాడు డిసెంబర్ 17 సూర్య న్యూస్:** బూర్గంపాడు మండలం సారపాకలోని ప్రముఖ పేపర్ పరిశ్రమ 'ఐటీసీ %-% పి.ఎస్.పి.డి'లో తాజాగా గుర్తింపు కార్మికసంఘం ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఎన్నికల ప్రక్రియ, షెడ్యూల్ లో భాగంగా ఈనెల 21న డిసిఎల్ గారితో అన్ని ట్రేడ్ యూనియన్ నాయకులు సమావేశం కావాల్సి ఉంది ఆరోజు ఎన్నికల తేదీ ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి ఇది ఇలా ఉండగా 13వ వేతనం ఒప్పందంలో భాగస్వాములైనటువంటి ముగ్గురు టిఎన్ టియుసి (ఆఫీస్ బేరర్స్) విజయ భాస్కర్ రెడ్డి. రెడ్డం రామకృష్ణారెడ్డి. సుతార్ నరేష్ కుమార్ అనే కార్మికులు టిఎన్ టియుసి కార్యవర్గానికి రాజీనామా చేసి ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు



మారం వెంకటేశ్వర రెడ్డి. స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గోనె దారుగా ల సమక్షంలో ఐ ఎన్ టి యు సి యూనియన్ లో చేరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మంచి వేతనం ఒప్పందం జరగాలంటే ఐ ఎన్ టి యు సి పక్షాలను అత్యధిక మెజార్టీతో గెలవవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు పార్టీ పరంగా మేము ఎప్పుడూ అండగా ఉంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి . పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర కనీసవేతనాల సలహా మండలి (మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డ్) సభ్యులు యారం పిచ్చిరెడ్డి, ఐఎన్టియుసి ఐటిసి సారపాక అధ్యక్షులు గొనె రామారావు, ఐ ఎన్ టి యు సి నాయకులు కార్యకర్తలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### డీసీసీ పదివిని వినియోగించుకొని రైతులకు,
# పార్టీ అభివృద్ధికి న్యాయం చేయాలి
#### నూతనంగా ఎన్నికైన డీసీసీ అధ్యక్షులను,ఉపాధ్యక్షులను సన్మానించిన ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్

**కర్నూలు డిసెంబర్ 17 సూర్య న్యూస్:** నూతనంగా ఎన్నికైన డిసిసి అధ్యక్ష ఉపాధ్యక్షులు రైతులకు పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా ముందుండాలని కర్నూలు జిల్లా ఆలూరు ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం డిసిసి అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని ఆయన సన్మానించారు. హొళగుంద మండలంలో జరిగిన నీటి సంఘం అధ్యక్షులు మరియు టీసీలు ఏకగ్రీవంగా నీటి సంఘం మండల డీసీసీ అధ్యక్షునిగా మిక్కిలినేని వెంకట శివప్రసాద్ను, ఉపాధ్యక్షులుగా





గూళ్యం పూజారి యస్. మల్లన్ననున ఎన్నుకోవటం జరిగిందని అన్నారు. వారికి ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ పార్టీ కార్యాలయంలో శాలువా మరియు పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు మిక్కిలి నేని వెంకట శివ ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు ఈ సేవ చేసే అవకాశం కల్పించిన ఇంచార్జ్ కు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బివీజి అభిమానులు ,మండల తెలుగు దేశం పార్టీ నాయకులు అలాగే నీటిసంఘం ప్రెసిడెంట్లు మరియు టిసిలు పాల్గొన్నారు.

#### నూతనంగా ఎన్నికైన డీసీసీ అధ్యక్షులను,ఉపాధ్యక్షులను సన్మానించిన
# టిడిపి ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి
### డీసీసీ పదివిని వినియోగించుకొని రైతులకు,పార్టీ అభివృద్ధి కి న్యాయం చేయాలి:టీడీపీ ఇంచార్జ్

**మంత్రాలయం డిసెంబర్ 17 సూర్య న్యూస్** కోసిగి మండలంలో మంగళవారం జరిగిన నీటి సంఘం అధ్యక్షులు మరియు టీసీలు ఏకగ్రీవంగా నీటిసంఘం మండల డీసీసీ అధ్యక్షునిగా అనంతసేనారెడ్డి ని, ఉపాధ్యక్షులుగా



అడివమ్మా గారి వెంకటరాముడు ని ఎన్నుకున్నారు. వారికి మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి కార్యాలయం లో శాలువా మరియు పూలమాలలు వేసి సత్తారించారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ రైతులకు ఈ సేవ చేసినందుకు అవకాశం కల్పించిన ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండల నాయకులు ముత్తురెడ్డి , పల్లెపాడు రామిరెడ్డి ,తోవి రామకృష్ణ ,నడిగేనేని అయ్యన్న ,రచ్చుమర్రి నరసింహులు,శివ, వీరేష్, హుసేని,హనుమంతు అలాగే నీటిసంఘం ప్రెసిడెంట్లు మరియు టిసిలు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ పరిరక్షణ...
# సీఎం చంద్రబాబు తోనే సాధ్యం
#### ముస్లిం మైనార్టీ సంఘం నాయకులు

**రాయదుర్గం డిసెంబర్ 17 సూర్య న్యూస్** ముస్లింల ఆస్తుల పరిరక్షణకై ముస్లిం మైనార్టీ సంక్షేమ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని మైనారిటీ యువ నాయకుడు బి ఎం నాదల్ తెలిపారు. మంగళవారం రాయదుర్గం పట్టణం వక్ఫ్ చట్టాలను పటిష్టంగా అమలు చేస్తూ గత ప్రభుత్వంలో ఉన్న బోర్డు సభ్యులను మాత్రమే రద్దు చేస్తూ వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడేందుకు బాధ్యత వహించాడన్నారు. జీవో 47 రద్దు



చేశారని, కేవలం నూతన వక్ఫ్ బోర్డులను నియమిస్తూ ఆస్తులు కాపాడేందుకే చైర్మన్ ఎంపిక చేయడం హర్షనీయమన్నారు. ముస్లిం మైనారిటీల పేదరిక నిర్మూలన కు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని బి ఎం నాదల్ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ ను నియమించలేదని వక్ఫ్ చట్టాన్ని రద్దు చేశారన్నారు. గత ప్రభుత్వం మైనారిటీలకు ఎటువంటి మేలు చేయలేదని విమర్శించారు. తెదేపా పాలనలోనే మసీదుల నిర్మాణం కొరకు , రిపేరీలకు,మౌలానా, ఇమాములకు వేతనాలు చెల్లించేందుకు రంజాన్ తోఫా, షాది మాల నిర్మాణం, విదేశీ విద్య వంటి పథకాలతో మైనారిటీ పేదరిక నిర్మూలనకుకి కృషి చేశాడన్నారు. రాజకీయ లబ్ధి కొరకు ప్రభుత్వ పెద్దలు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మైనారిటీ లకు వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు అండగా ఉంటారని బి ఏం నాదే ఆలీ ( నాదల్ ) ఆశాభావంవ్యక్తం చేశారు.

## పుట్టినరోజు సందర్భంగా...
# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి డిసెంబర్ 17 సూర్య న్యూస్** మండలంలోని కమలపాడు రోడ్డు లో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో రాయల చెరువులోని ప్రముఖ





పారిశ్రామికవేత్త సివి రమణా రెడ్డి 65వ పుట్టినరోజును జరుపుకున్నారు. ఆపదలో ఆదుకోవడమే కాకుండా , ఆనందాన్ని కూడా అందరితో పంచుకోవాలని భావన. అలాంటి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి తన పుట్టినరోజు శుభ సందర్భముగా అగాపే ఆశ్రమంలో, దివ్యాంగులకు, వృద్ధులకు, అనాధలకు ప్రేమతో అన్నదానం చేశారు. ఆయన భార్య హరికృప, కుమారుడు ప్రణయ్ రెడ్డి, కోడలు తేజస్విని, కూతురు ప్రియాంక, అల్లుడు ప్రనూస్, కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు పాల్గొన్నారు. ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ

**దుత్తలూరు డిసెంబర్ 17సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు విడవలూరు మండలం విడవలూరు గ్రామములో గల కామాక్షి నగర్, ఇందిరమ్మ కాలనీ, ఎలగాలమ్మ కాలనీ మరియు కోవూరు మండలం చంద్రమౌళి నగర్ లో చర్చి విశ్వాసులకు చీరలు దుప్పట్లు మరియు 2025వ నూతన సంవత్సరం క్యాలెండర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ యేసు




పాదం, పాస్టర్ సిహెచ్ భాస్కర్, పాస్టర్ సాల్మన్ క్రిస్మస్ పండుగ సందర్భంగా పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేయాలని ఈఎంసీ ఫౌండేషన్ వారికి తెలుపగా వెంటనే వారు స్పందించి, ఇందులో భాగంగా నూతన సంవత్సరపు క్యాలెండర్స్ కూడా పంపిణీ చేయడం జరిగిందని ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ, పేదల పట్ల ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తున్నామని తెలిపారు.

# సూస్థిర అభివృద్ధి లక్ష్యాలు

**దేవరపల్లి డిసెంబర్17 సూర్య న్యూస్** మండల పరిషత్ కార్యాలయము నందు సుస్థిర అభివృద్ధి లక్ష్యములు(%ూాణ+%) కార్యక్రమము 2వ బ్యాచ్ నిర్వహించినారు. ఈ కార్యక్రమమును మండల పరిషత్ అధ్యక్షులు కెవికె దుర్గారావు ప్రారంభించినారు . ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యస్ వేణుగోపాల రెడ్డిఅధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది ఆరోగ్య శాఖ వారు రూరల్ వాటర్ సర్వీసెస్ ఏఈ మండల పరిషత్ ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి మరియు వెలుగు ఏఈ నాగలక్ష్మి ఆరోగ్య శాఖ మరియు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పావర్టీ విలేజెస్ గురించి మరియు ఆరోగ్యవంతమైన గ్రామాల యొక్క విధి విధానాలు గ్రామాల్లో నీటి సమృద్ధి మార్గములు గ్రామాలను పరిశుభ్రమైన పచ్చనైన గ్రామాలుగా తీర్చిదిద్దడం స్వయం సమృద్ధి సదుపాయాలు గల గ్రామాలు నిర్మించడానికి మరియు సామాజిక న్యాయము





మరియు సామాజిక భద్రత కలిగిన గ్రామాలుగా రూపొందించడానికి సుపరిపాలన అందించే గ్రామాలుగా తీర్చిదిద్దడం వంటి లక్ష్యముగా వాటికి సంబంధించిన అంశాలు గూర్చి మండల స్థాయి అధికారులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమాలు ఆరు రోజులు పాటు మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహిస్తారు. 2 వ బ్యాచ్ నాకు శిక్షణ జరుగును.

సూర్య

బుధవారం 18 డిసెంబర్, 2024

## విద్యాభివృద్ధికి కుటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

**దేవరపల్లి డిసెంబర్ 17 సూర్య న్యూస్** విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాస్ అన్నార




దేవరపల్లి మండలం యర్న గూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు కమీషనర్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సంకల్ప్ కార్య క్రమంలో భాగంగా ముద్రిం చిన స్టడీ మెటీరియల్ ను కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గద్దె శ్రీనివాస్ గౌరవ ప్రతినిధి దుగ్గిరాల వీరసత్యం చేతులమీదుగా విద్యార్థులకు అందించారు.విద్యార్థులు సమయపాలన పాటించడం ఏకాగ్రతతో విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకుని తల్లితండ్రులకు విద్యానిలయానికి తదుపరి సమాజానికి మార్గ దర్శకులుగా నిలుస్తారని కళాశాల ప్రిన్సిపాల్ పి ఛత్రపతి శివాజీ తెలిపారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది టి నాగేశ్వరరావు దాసరి సుధాకరన్ కె రమేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యేసు బోధనలు ఆదర్శం

**ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు**

**మహానంది డిసెంబర్ 17 సూర్య న్యూస్:** యేసు ప్రభు తన బోధనల ద్వారా ప్రపంచంలో శాంతిని నెలకొల్పాడని డి ఐ ఓ డాక్టర్ సుదర్శన్ బాబు అన్నారు.మహానంది మండలం



ఎం. తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం డాక్టర్ భగవాన్ దాస్ అధ్యక్షతన నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ పండుగనుద్దేశించి ప్రసంగించారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ భగవాన్ దాస్ మాట్లాడుతూ విభిన్న మతాలకు పుట్టినిల్లు భారతదేశమని తెలిపారు. అనంతరం వారు కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ వేణు కార్తికేయ, డాక్టర్ నటరాజ, ఎం పి హెచ్ ఈ ఓ హుస్సేన్ రెడ్డి, విజయ రెడ్డి, జగదీశ్వరప్ప, ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతమానుపల్లెలో పల్లె పిలుస్తోంది కార్యక్రమం

**సి బెళగల్ డిసెంబర్ 17 సూర్య న్యూస్** మండలంలోని సి.బెళగల్ మరియు చింతామను పల్లె రైతు సేవా కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్




కుమార్ పోలం పిలుస్తుందని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లా దుతూ అదేవిధంగా ఎవరైనా రైతు సోదరులు సూక్ష్మ బిందు సేద్య పథకం ద్వారా లింకు పైపులు ఇవ్వడం జరుగుతుందని సబ్సిడీ ద్వారా ఇవ్వడం జరుగుతుందని వ్యవసాయ అధికారి తెలియజేశారు. కావలసినవారు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్ర ఇన్చార్జిలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి తెలియజేశారు. అదే విధంగా పొలం పిలుస్తుందని కార్యక్రమంలో మొక్కజొన్న పంటలో సాగుకు మెలకువలు సూచనలు వ్యవసాయ అధికారి తెలియజేశారు. ప్రస్తుతం మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును ఆశిస్తుంది దీని నివారణకు ఒక లీటర్ నీటికి 5 ఎమ్.ఎల్ వేప నూనె మరియు ఒక లీటర్ నీటికి 4 గ్రాముల ఇమామెక్టిన్ బెంజోయేట్ కలుపుకొని పిచికారి చేసుకోవాలి అని వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈఓ హిమబిందు ,వీఏలు ప్రవీణ్ ఆసిఫ్ ,ఎంపీఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ షర్మిల పుట్టినరోజు వేడుకలు

**రక్తదానం చేసిన వేలూరు శ్రీనివాస్ రెడ్డి**

**పులివెందుల డిసెంబర్ 17సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి జన్మదినం సందర్భంగా పులివెందుల లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ



అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల లో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా అంధుల ఆశ్రమం లో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని రక్తనిధి కేంద్రం లో వేలూరు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపాల్ రెడ్డి తో పాటు కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీపిక రెడ్డి మాట్లాడుతూ షర్మిల రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం అభినందనీయం అని ఈ సందర్భంగా రక్తదానం చేసిన నాయకులను, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వేలూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానమని సందర్భం ఏదైనా రక్తదానం చేయడం ఓ సామాజిక బాధ్యత గా యువత అలవరచుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సుబ్బారాయుడు, శివ,రక్తనిధి సిబ్బంది అన్నమ్మల్, మహమ్మద్ రఫీ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కంకటావ రైతు సేవా కేంద్రం లో ధాన్యం తేమ శాతం పరిశీలించిన పి.పి.సి.ఇంచార్జ్ వెంకటేశ్వరరావు





**కృష్ణా /పెడన బ్యూరో డిసెంబర్ 17 సూర్య న్యూస్:** గూడూరు మండలం కంకటావ గ్రామంలో రైతుసేవా కేంద్రంలో రైతు వద్ద నుంచి సేకరించిన ధాన్యాన్ని మాయిచర్ మిషన్ పై తేమశాతం పరిశీలించిన పీసీసీ ఇంచార్జ్ వీరవల్లి వీర వెంకటేశ్వరరావు. ప్రభుత్వం వారు ఈ విధమైన రైతు సేవా కేంద్రాల ద్వారా రైతుకి ఎంతో మేలు చేస్తున్నాయని గోతాములు సంచులు, రైతు తోలిన ధాన్యం నగదు వెంటనే ఎకౌంట్లో పడుతున్నదని రైతులందరూ ఎంతో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం టి ఏ,రైతులు సెక్రెటరీ రైతులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం పాటుపడతా...!

**ఆలూరు బ్రాంచ్ కాలువ డిసిసి అధ్యక్షుడు కిష్టప్ప చౌదరి**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 17 సూర్య న్యూస్** ఆలూరు బ్రాంచ్ కాలువ అభివృద్ధితో పాటుగా, రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని, ఆలూరు బ్రాంచ్ కాలువ డిసిసి అధ్యక్షుడు నగరడోన కిష్టప్ప పేర్కొన్నారు. మంగళవారం గుంతకల్లు పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన డబ్ల్యూయుఏ ప్రెసిడెంట్లు అందరూ కలిసి డిసిసి అధ్యక్షునిగా నగరడోన కిష్టప్ప ను ఇరిగేషన్ డిఇ చంద్రశేఖర్, జెఈలు తిమ్మారెడ్డి,అప్తార్ బేగం,ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిఇ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నూతనంగా డిసిసి ప్రెసిడెంట్ గా ఎన్నికైన నగరడోన కృష్ణప్ప , డిసిసి ఉపాధ్యక్షులుగా మీసాల రామాంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు. డబ్ల్యూయుఏ లుగా చిప్పగిరి ధనుంజయ, రామదుర్గం రామచంద్రప్ప, చింతకుంట కిష్టప్ప, అర్దగిరి హరినాథ్, లు ప్రెసిడెంట్ లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఆలూరు బ్రాంచ్ కాలువ డిసిసి ప్రెసిడెంట్ నగర డోన కిష్టప్ప మాట్లాడుతూ రైతులకు ఎటువంటి సమస్య వచ్చినా ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కుటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి పెద్దపీట వేసిందని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆయకట్టు సాగు రైతులు అభివృద్ధి చెందుతున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఆలూరు బ్రాంచ్ కాలువ అభివృద్ధికి,రైతులతో కలిసి కృషి చేస్తానన్నారు. డిసిసి ప్రెసిడెంట్ గా తనను ఎన్నుకున్నందుకు తెలుగుదేశం, జనసేన, బిజెపి





నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజా సంక్షేమాన్ని మరియు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతుందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా మొట్టమొదటిగా నీటి సంఘం ఎన్నికల్లో ఎక్కడ చూసినా టిడిపి అభ్యర్థులు ఏకగ్రీవాలు చేసి ఘన విజయం సాధించాలన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణంతో గ్రామాలను అభివృద్ధి బాటలో నడుపుతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని రాష్ట్ర అభివృద్ధి ఆయన వల్ల మాత్రమే అవుతుందన్నారు. నీటి సంఘం ఎన్నికల్లో దశాబ్ద కాలంగా జరగకపోవడం వల్ల సాగునీరు సరిగా అందగా రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారన్నారు. రైతులకు సాగునీటిని సరైన సమయం వరకు అందజేయాలని ఇరిగేషన్ అధికారులకు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమాన్ని గుర్తించుకొని నీటి సంఘం ఎన్నికలు నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మేకల రవి యాదవ్, రామదుర్గం తిమ్మయ్య, నగరడోన రంగన్న, మీసాల బసన్న, బోగేష్ స్వామి, జనార్దన్ స్వామి,నగరడోన దుబ్బ నాగన్న, సంజీవ రాయుడు, దేగులపాడు పర్టిలైజర్ గోవిందరాజులు, తిమ్మాపురం నాగిరెడ్డి, కుందనగుర్తి నెట్టెప్ప, కృష్ణం నాయుడు, నంచర్ల శివలింగ, తో పాటు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## షిరిడి నగర్‌లో వంక స్థలాన్ని.... దర్జాగా కబ్జా.!

**కోట్లాది రూపాయలతో భవనాలు నిర్మించిన కబ్జాదారులు.!**

**ఏకంగా చెక్ డ్యామ్ ను ఆక్రమించుకొని ఇళ్ల నిర్మాణాలు**

**నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారులు..!**

**వంక స్థలాన్ని కాపాడాలని కాలనీవాసులు ఎమ్మార్వోకు వినతి**



**సోమందేపల్లి నవంబర్ 17 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజక వర్గం సోమందేపల్లి మండల కేంద్రములోని షిరిడి నగర్ నందు ఉన్న సర్వే నంబర్స్ 763, 761, 762, 763, 771, 773 అన్యక్రతం అయినది.విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సోమందేపల్లి మండలం కేంద్రములోని షిరిడి నగర్ కాలని వాసులు తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. సర్వే నెంబర్లు 763,761, 762, 763, 771,7736 వంక అక్కమ్మ కొండ మీద నుండి వచ్చే వర్షపు నీరు ఈ వంక ద్వారా అమిదాల కుంట కి వెళ్లి అక్కడ నుండి పెనుకొండ రిజర్వ్ ఫారెస్ట్ లోకి వెళ్లి గోనిపింట ద్వార ముందుకు వెళ్ళుతుంది. అయితే మా కాలని లోని కొంతమంది వ్యక్తులు ఈ వంకకు అడ్డంగా రెవెన్యూ వంకను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేశారని,చిన్నపాటి వర్షానికే బురదమయం అయి బయటకు వెళ్లాలన్న ఇబ్బందులు పడుతున్నామని, గతంలో అనేక మార్లు ఈ విషయం పైన జిల్లా అధికారులకు, డివిజనల్ అధికారులకు మరియు మండల స్థాయి అధికారులకు అనేకమార్లు బర్జీల రూపంలో అనేక విన్నపములు చేసినాము అలాగే జిల్లా నిటి పారుదల శాఖా కు,మండల రెవిన్యు అధికారి కీ ఈ సమస్యను పరిష్కరించుట కొరకు రిసర్వే చేయమని తెలిపిన కూడా సంబదిత అధికారులు ఎవ్వరు కూడా దీనిపై ఎలాటి చెర్యలు తీసుకోలేదు.కావున శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ ఆర్డిఓ కు మా కాలని వాసులు పడుతున్న ఇబ్బందుల గురించి మండల స్థాయి అధికారుల ద్వారా రిసర్వే చేపించి ప్రభుత్వ చెక్ డ్యామ్ ను, ప్రభుత్వ భూమిని అన్యక్రతం చేసిన వ్యక్తుల నుండి స్వాధీనం చేసుకొని వర్షపు నీరు వెళ్ళే విధముగా మా కాలని నందు డ్రైనేజి కాలువలు మరియు కాలని వర్ణలు, సీసీ రోడ్ల నిర్మాణం చేయవలసిందిగా షిరిడి నగర్ కాలనీవాసులు తాసిల్దారు వద్ద వినతి పత్రం అందజేశారు.

## ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి



**హిందూపురం డిసెంబర్ 17సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం లేపాక్షి మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ నెల 17నుండి 20వరకు ఆధార్ క్యాంప్ ను నిర్వహిస్తున్నారు. ఎవరైనా కొత్త ఆధార్ కార్డు తీసుకోవాలన్న, ఆధార అప్డేట్, ఫోన్ నెంబర్ మార్పు ,అడ్రస్ మార్పు, పేరు మార్పులు తదితర ఆధార్ కి సంబంధించిన మార్పులు చేసుకోవాలంటే పులమతి జడ్పీహెచ్ హై స్కూల్ లో నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ నిర్వాహకులు డిజిటల్ అసిస్టెంట్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సమయం ఉదయం 9గంటల నుండి 5 గంటల వరకు జరుగును.మండలం లోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ప్రయాణ ఖర్చులు తగ్గించుకొని లబ్ది పొందాలని శ్రీనివాసులు తెలిపారు.

## ఇంపాక్ట్ మోటివేషన్ సర్టిఫికెట్ పొందిన రాయి శివకుమారి

**ప్రముఖులు ప్రసంశించి అభినందనలు తెలిపారు**

**తిరుపతి/ నాయుడుపేట బ్యూరో డిసెంబర్ 17సూర్య న్యూస్** ఇంపాక్ట్ మోటివేషన్ స్పీకర్ గా తిరుపతికి జిల్లా సంబంధించి తిరుపతి వాసైన రాయి శివ కుమారి..తిరుపతిలో ఓ హోటల్ నందు డిసెంబర్ నెల రెండు రోజుల్లో జరిగిన కార్యక్రమం



ఇంఫాక్ట్ పౌడర్ గంప నాగేశ్వరరావు అధ్యక్షతన తహసున్నిసా బేగం ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో రాయి శివకుమారి ఉత్తమ మోటివేషన్ స్పీకర్ గా అర్హత సాధించి సర్టిఫికెట్ పొందారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాల నందు విద్యార్థులకు భవిష్యత్తుపై ఉన్నతమైన లక్ష్యం, సమాజ సేవ, సమాజ అభివృద్ధికి బాటలు వేసే విధంగా వారిని సమాజంలోనూ దేశంలోనూ ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే విధంగా తన వంతు కృషి చేస్తానని ఇంపాక్ట్ మోటివేషన్ సర్టిఫికెట్ పొందిన రాయి శివకుమారి తెలిపింది. ఈ సందర్భంగా పలువురు విద్య వ్యాఖ్యలు లాయర్లు డాక్టర్లు పారిశ్రామికవేత్తులు రాజకీయ నాయకులు శివకుమారిని ప్రశంసించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్, రీజినల్ ప్రెసిడెంట్ రత్నశేఖర్, నేషనల్ డైరెక్టర్ సుబ్బారావు, వర్క్ షాప్ ఇంచార్జ్ తహసున్నిసా బేగం మరియు మెంటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎపిసిసి అధ్యక్షురాలు... వైయస్ షర్మిలా రెడ్డి జన్మదిన వేడుకలు

**గుంతకల్లు డిసెంబర్ 17 సూర్య న్యూస్ :** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్ ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణ అధ్యక్షులు తగరం రామాంజనేయులు



ఆధ్వర్యంలో ఎపిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు తగరం రామాంజినేయులు మాట్లాడుతూ.... ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి 51 వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యలయంలో తగరం రామాంజనేయులు బృందం కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.షర్మిలమ్మ అకుంఠిత దీక్షతో ప్రభుత్వం పైన గత ప్రభుత్వాల తప్పిదాలపై నిరంతర పోరాటం చేస్తున్న దీశాలి షర్మిలమ్మ ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరియు ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి సాదిస్తుంది. ఆతి పోరాట పటిమకు నిరంతరం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నిరంతరం అమె ఆడుగుజాడల్లో నడుస్తాం అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి.లక్ష్మి నారాయణ యాదవ్, సీనియర్ నాయకులు షేక్ మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు బి.రామచంద్ర, మండల నాయకులు పి.విజయమెహన్ రెడ్డి, బి.పుల్లన్న ,కోర్టు మస్తాన్ ,దాసరి రవికుమార్ ,షేక్ ఇబ్రహీమ్, తలారి శ్రీనివాసులు, బూర్ల నాగరాజు, కమాన్ తిమ్మారెడ్డి, మహిళా నాయకురాళ్ళు ఎం.దీప్తి ,తులసి, కమల, లత తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం గ్రామ పంచాయతీ పరిధిలో వీధి కుక్కలకు వింత వ్యాధి

**భయాందోళనలో గ్రామస్తులు..!**

**మహబూబాబాద్ డిసెంబర్ 17 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో వీధి కుక్కలకు వింత వ్యాధి సోకడం వల్ల ప్రజలు భయంతో వణికిపోతున్నారు.పాఠశాల విద్యార్థులు బడి పాట పట్టాలంటే ఏ కుక్క కాటు వేస్థుందోనని ఆందోళన వ్యక్తం చేస్థున్నారు.ఈ మద్య కాలంలో ప్రతి వీధిలో చికెన్ వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడే విదిల్చడంతో వాటిని తింటున్న వీధి కుక్కలు ఎలర్జీతో బాధపడుతూ బయ్యారం గ్రామంలో సంచరిస్తున్నాయి.వీటితో ఉండే పలు వీధి కుక్కలకు కూడా ఈ అంటువ్యాధుల వ్యాపించి తీవ్రమైన ఎలర్జీ వ్యాధి బారిన పడుతున్నాయి.దీనిపై గ్రామ పంచాయతీ అధికారులు కానీ





పశువైద్యులు కానీ దృష్టి సారించకపోవడంతో స్థానికులు తీవ్ర భయందోళనకు గురవుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలర్జీ వ్యాధి బారిన బడిన వీధి కుక్కలను గుర్తించి వాటికి సరైన వైద్యం అందించాలని పలువురు కోరుతున్నారు.అలా కాకుండా వాటిని కట్టడి చేయాలని,ఈ ఎలర్జీ బారి పడిన కుక్కల నివారణ చర్యలు తీసుకోవాలని పలువురు వేడుకుంటున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# గెల మాగి...కష్టాలు మూగి

**మహానంది డిసెంబర్ 17సూర్య న్యూస్:** పొలాల్లో వ్యవసాయం చేయాల్సిన రైతులు రోడ్డున పడుతున్నారు.పండించిన పంటలను గిట్టుబాటు ధర లభించక ...చేసిన అప్పును



తీర్చలేక అల్లాడుతున్నారు. మరోవైపు ప్రకృతి సహక రించకపోవడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. మహానంది మండ లం లో సుమారు రెండువేల మంది రైతులు పదివేల ఎకరాలకు పైగా అరటి సాగు చేస్తున్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టారు. దిగుబడి చేతికొచ్చే సమయానికి ధర పడిపోయింది. దీనికి తోడుగా చలి వాతావరణం కారణంగా ఆర్టికల్ చెట్ల పైనే మాగిపోతున్నాయి. గెలలు అమ్ముదామంటే దళారులు నిలువుగా మోసం చేస్తున్నారు. పండిపోయిన గెలలు ఎగుమతి చేయలేక చెట్లపైనే అలాగే వదిలేయలేక వచ్చిన కాడికి అమ్ముకుందామని నిర్ణయించుకుంటున్నారు. నంద్యాల -విజయవాడ జాతీయ రహదారిపై అమ్ముకుంటున్నారు.

**తక్కువ ధరకు కొనుగోలు:-** ఇలా మార్కెట్కు తీసుకెళ్తే కనీసం పది రూపాయలు కొనుగోలు చేయడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు మంచి ధర ఉంటే కిలో 11 రూపాయలు, నాణ్యత తక్కువగా ఉంటే ఏడు రూపాయలు కొనుగోలు చేసే వారిమని వ్యాపారాలు చెబుతున్నారు. మన రాష్ట్రంలో ప్రకాశం గుంటూరు విజయవాడ తో పాటు ఒరిస్సా తమిళనాడు మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు గెలలు ఎగుమతి చేస్తున్నారు. చలి కారణంగా మాగిపోవడంతో ఇలా రోడ్ల పైన అమ్ముకుంటామని పేర్కొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు

**తహశీల్దార్ రామచంద్రుడు**

**తొండూరు డిసెంబర్ 17సూర్య న్యూస్:** గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కరించడానికి, ప్రభుత్వం రెవిన్యూ సదస్సులో నిర్వహించిందని తహశీల్దార్, బి



రామచంద్రడు అన్నారు. మంగళ వారం తొండూరు మండలంలోని బూచిపల్లి రైతు భరోసా కేంద్రం లో రెవెన్యూ అధికారులు సదస్సును నిర్వహించారు భూముల కొలతలు పట్టాదారుల పాసు, బుక్కులు ఆన్లైన్లో భూములు ఎక్కించుకొనుట భూ సర్వేలు తదితర వాటిపై అర్జీలను రైతుల వద్ద నుంచి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రామచంద్రుడు రైతులు ఇచ్చిన అర్జీలను ఆన్లైన్లో ఎక్కించి త్వరగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటి ఈ రాజేశ్వరి, డిప్యూటీ తహసిల్దార్, రామకృష్ణారెడ్డి, మండల సర్వే రాఘవేంద్ర, ఆర్ ఐ, ఏసోబు, వీఆర్ఏ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

### ఒలింపియాడ్‌లో రాష్ట్రస్థాయి 3వ ర్యాంక్ సాధించిన

# శాంతినికేతన్ విద్యార్థులు






**నంద్యాల డిసెంబర్ 17 సూర్య న్యూస్** గత నెల నవంబర్ లో జరిగిన రామానుజన్ గణిత మహోత్సవ ఒలింపియాడ్ పరీక్షలో నంద్యాల క్రాంతి నగర్ యందలి శాంతినికేతన్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి 3వ ర్యాంక్‌ను సాధించి సత్తా చాటారు. 7వ తరగతి విద్యార్థి సి.పవన్ కుమార్ మరియు 9వ తరగతి విద్యార్థి డి. పవన్ కుమార్ ఈ ప్రతిభను ప్రదర్శించారు. ఈ గొప్ప విజయానికి గుర్తుగా జిల్లా విద్యా అధికారి జనార్ధన్ రెడ్డి మరియు స్కూల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి,కి పతకాలు, జ్ఞాపికలు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు.పాఠశాల ఛైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కృషిని ప్రశంసించి మరింత ఉన్నత స్థాయిలో ప్రతిభను చూపాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఘనత స్కూల్‌కు గొప్ప పేరు తీసుకువచ్చిందని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శారదా మేడమ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విజయశీల విద్యార్థులందరికీ ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రణాళిక

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట డిసెంబర్17 సూర్యన్యూస్** నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లుగా స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



(తాతయ్య)అన్నారు.పట్టణంలోని రంగనాయక స్వామి బజార్, మహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయం వీధి, బొడ్రాయి బజార్, పాతపేట గడ్డ తదితర ప్రాంతాలలో మంగళవారం ఎమ్మెల్యే తాతయ్య,మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, మున్సిపల్ అధికారులు సచివాలయ అధికారులు, సిబ్బంది,స్థానికులతో కలసి పర్యటించారు.స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అద్దాల బజార్ ఆంజనేయ స్వామి వారి ఆలయం నుండి ఓవిఆర్ అపార్ట్మెంట్ వరకు నూతన రోడ్డు అభివృద్ధి చేయాలని స్థానికులు కోరగా మున్సిపల్ కమిషనర్ కు ఈ రోడ్డు ప్రతిపాదనలను పంపాలని సూచించారు. బొడ్రాయి బజార్లో పారిశుధ్య నిర్వహణ సమస్యను స్థానికులు తెలియజేశారు సమస్య ఉత్పన్నం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సానిటరీ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రంగనాథ స్వామి వారి గుడి నుండి పాతపేట గడ్డ వరకు ప్రధాన వీధిని దశలవారీగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధానమైన సమస్యలను ఒక ప్రణాళికను సిద్ధం చేసి వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. స్థానికులు తెలియజేసే సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు నాయకులు పున్న ఉపేంద్ర, పసుమర్తి తాండవ కృష్ణ, అత్తులూరి వెంకటేశ్వర్లు, కొండూరు వెంకట నాగేశ్వరరావు, మోహన్ రావు, బద్రి నారాయణ స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు వచ్చి భూ సమస్యల పరిష్కారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఖండ్రిగ గ్రామ రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం డిశంబర్ 17సూర్య న్యూస్ :** ప్రజల వద్దకు వచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తాం చేయడమే లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట మండలం ఖండ్రిగ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే సత్యానందరావు, ఆర్డీఓ శ్రీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ భూములు కబ్జా గాని లేదా సమస్యలు గానీ ఎదురైతే వారిని పరిష్కరించడం కోసమే ఈ రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారని అలాగే భూములను కాపాడుకోవడం కోసం ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ బిల్లు తీసుకురావడం జరిగింది అన్నారు.దీంతో మన భూములకు రక్షణ కలుగుతుందని ఈ రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకుని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సత్యానందరావు సూచించారు.ఈ కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాస్,రెడ్డీ తాతాజీ,వాసంశెట్టి సత్యనారాయణ, గుబ్బల సత్తిపాండు, గూడెల వెంకటేశ్వర రావు, దునబోయిన అప్పారావు, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, చోడే రాజారమేష్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### అర్హులైన మత్స్యకార మృత కుటుంబాలకే

## పరిహారం ఇవ్వాలని కలెక్టరుకి వినతి

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 17సూర్య న్యూస్** 1996లో కోనసీమ ప్రాంతంలో వచ్చిన తుఫానులో వేటకు వెళ్లి మరణించిన మత్స్యకార కుటుంబాల వారికే పరిహారం




అందివ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు లంకే మహేష్ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. సుమారుగా ఆ సమయంలో వేటకు వెళ్లి 2600 మంది వరకు మరణించారని అందువల్ల వారిని గుర్తించి తమ సంస్థ ఇన్సూరెన్స్ పరిహారం కోసం సుమారు 28 ఏళ్లకు పైగా వివిధ దశల్లో న్యాయపోరాటం చేస్తున్నట్లు కలెక్టర్ కు చెప్పారు. ఈ సందర్భంగా లంకే మహేష్ కలెక్టర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తమ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సంస్థ మృతి చెందిన మత్స్యకార కుటుంబాలకు 28 ఏళ్లుగా ఇన్సూరెన్స్ పరిహారం ఇవ్వాలంటూ పోరాడుతున్నామని చెప్పారు. దీనిపై సుదీర్ఘ న్యాయ పోరాటం అనంతరం ఈ ఏడాది నవంబర్ నెలలో 1996 తుఫాను సమయంలో చనిపోయిన మత్యకారులందరికీ పరిహారం ఇవ్వాలంటూ హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు మహేష్ చెప్పారు. ఈ ఉత్తర్వులు అనుసరించి 1996లో చనిపోయిన మృతుల వారసులను తమ సంక్షేమ సంస్థ ద్వారా ఇంటింటికి వెళ్లి గుర్తించి వారి పేర్లను రెవెన్యూ, ఇన్సూరెన్స్ వారికి ఇస్తామని చెప్పారు. అర్హులకు ఆ ఇన్సూరెన్స్ చెక్కులను సీఎం, సిఎస్ ద్వారా అందించేందుకు ఎనలేని ప్రయత్నం చేస్తానని మహేష్ పేర్కొన్నారు. అందువల్ల నాడు చనిపోయిన మత్స్యకార కుటుంబాల వారు ఎవరైనా ఉంటే కాకినాడ జగన్నాధపురం, చిన్న మార్కెట్ సాయిబాబా గుడి వద్ద ఉన్న తమ సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కర్రి నాగవేణి, మత్స్యకార మృతుల కుటుంబాలకు చెందిన వారసులు పాల్గొన్నారు.

### ఘనంగా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు

## వైయస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలు

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 17 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం హొలగుంద మండలం హెబ్బటం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమానుల్లా



ఆధ్వర్యంలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నడుమ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ వర్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాంజనేయులు,మాజీ మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్, కరెంటు గోవిందు,వరకుమార్, తిమ్మప్ప,నవీన్ ,వెంకటేష్, గిరి,వీరాంజనేయులు,రాజేష్, కురుకుంద రాజు, పక్కీరప్ప మరియు మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జమిలీ ఎన్నికలు అనర్థదాయకం

**రాజ్యాంగస్ఫూర్తికి బీటలు వారే పరిణామాలు ఎదురవుతాయి పౌరసంక్షేమసంఘం**




**కాకినాడ బ్యూరో డిసెంబర్ 17సూర్య న్యూస్** దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొన్నాళ్ళ వరకు అయిదేళ్లకోసారి జమిలీ ఎన్నికలు జరిగినా ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా విఫలం కావడం వలన దేశ రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలకు నిరంతర ప్రజాస్వామ్య ఎన్నికలు ఎప్పటికప్పుడు జరుపుకుంటున్న వ్యవస్థగా వుందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఒకే సారి అన్ని ఎన్నికలు పూర్తి చేయాలనుకోవడం అరంభంలో సాధ్యం అయినట్టుగా భవిష్యత్తు ఎన్నికలు కూడా అదే తీరుగా జరిగే అవకాశం వుండదన్నారు. మధ్యలో ప్రభుత్వం పడిపోయిన సందర్భంలో ఎన్నికలకు వెళ్ళాల్సి వస్తే మిగిలిన గడువుకు మాత్రమే ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జమిలీ అనేది జంబలకిడి పంబ అయితే మధ్యంతర ఎన్నికలు వస్తే పంబలకిడి జంబగా మారుతుందన్నారు. దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల స్వపరిపాలన నిర్దిష్టంగా లేదని 1993 లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏడాదికి 4సార్లు గ్రామసభ తప్పని సరి చేసినప్పటికీ అమలు చేయకుండా వాటి హక్కులు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల చేతుల్లో పెట్టుకున్నాయని ఎన్నికలు వున్నా లేకున్నా దేశవ్యాప్తంగా గ్రామాలు పట్టణాలు నగరాల్లో ప్రజలతో వార్డు కమిటీలు డివిజన్ కమిటీలు ఏర్పాటు చేసి ప్రజా వాణి నిర్ణయాలు అజెండాగా అమలు చేయాల్సి వుండగా వాటిని పూర్తిగా అమలు చేయకుండా 75 గణతంత్ర దినోత్సవాలు పూర్తి చేసుకున్న తరుణంలో స్థానిక ప్రభుత్వాల పాలన జమిలీ కారణం గా జంబపంబ అంబ లకిడి జంబగా మారే ధోరణి వుంటుందన్నారు. పార్టీఫిరాయింపులతో ఆర్థికనేరగాళ్ళతో అలవిమాలిన తనంగా నిండిపోతున్న చట్ట సభలు జమిలీతో మరింత నేతిబీర అవుతాయని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు పేర్కొన్నారు. లోక్ సభలో 542/233 రాజ్యసభలో 234/108 స్థానాలు కలిగిన కేంద్ర ప్రభుత్వం జమిలీకి తెరతీయడం క్రియాశీలక రాజకీయ శిరచ్ఛేదంగా వుందన్నారు. ప్రాంతీయ పార్టీల ఉనికి పూర్తిగా దెబ్బతినే ప్రమాదం వుంటుందన్నారు. దేశంలో ఏదో ఒక జాతీయ పార్టీకి కొమ్ము కాయాల్సిన దుస్థితి స్థానిక ప్రభుత్వాల వరకు ఈ చీడ దాపురిస్తుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి బీటలు వారే అప్రజాస్వామిక విధానాలు జమిలీ వ్యవస్థలో ఎదురవుతాయన్నారు. ప్రపంచంలో 40కోట్ల జనాభా కలిగిన కెనడా 10కోట్ల జనాభా కలిగిన స్వీడన్ దేశాల్లో తప్ప మరెక్కడా జమిలీ నిర్వహణ లేదన్నారు. 142కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో నిరంతర ప్రజాస్వామ్య ప్రక్రియ నిర్వహణ లేకుంటే నియంతృత్వ పోకడలు ఏర్పడి వినాశనానికి దారి తీస్తాయన్నారు.

## ధ్యానంతో ఆరోగ్య వంతమైన జీవనం

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట డిసెంబర్17 సూర్యన్యూస్** మానసిక, ఆర్థిక ఒత్తిళ్ళను,ఆందోళనలను తగ్గించుకోవడంలో ధ్యానంతో మంచి ఫలితాలు వస్తాయని శాసనసభ్యులు శ్రీరాం



రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. జగ్గయ్యపేట పట్టణములో మినీ బైపాస్ రోడ్ లోని ధ్యాన కేంద్రంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తాతయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరూ ఏదో ఒక విషయంలో ఒత్తిడికి గురవటం సహజంగా మారిందన్నారు.కొందరు ఆర్థికంగానూ మరికొందరు అనారోగ్యంగాను మరికొందరు ఆందోళనలతో,పనికి సంబంధించిన, ఉద్యోగాలకు సంబంధించి ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. వీటికి పరిష్కారంగా ప్రశాంత వాతావరణంలో ధ్యానం చేయటం వల్ల మంచి ఫలితాలు వస్తాయని పెద్దలు తెలియజేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నదాంట్లో సంతృప్తి చెందితే ఆరోగ్యకరమైన జీవనం లభిస్తుంది అని అన్నారు.మానసిక ప్రశాంతతకు ధ్యానం,యోగ వంటివి ఉపయోగపడతాయన్నారు.

# ఏలేరు ప్రాజెక్ట్ ఇరిగేషన్ పథకం నీటి పంపిణీ సంఘం ఎన్నిక

**కాకినాడ /జగ్గంపేట బ్యూరో డిసెంబర్ 17సూర్య న్యూస్** పెద్దాపురం ఏలేరు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో ఏలేరు ప్రాజెక్టు ఇరిగేషన్ పథకం నీటి పంపిణీ సంఘం (డిసి) నేటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు ఎన్నిక నిర్వహించారు.ఏలేరు ఆయ కట్టు నీటి పంపిణీ సంఘం (డి సి) జగ్గంపేట, కిర్లంపూడి నీటి వినియోగదారుల సంఘం చైర్మన్ లు గా నీలం శ్రీనివాస్, బస్వా వీరబాబు వైస్ చైర్మన్ గా కంటే రామారావు (బుల్లబ్బులు), శరకణం వీర వెంకటరమణ జగ్గంపేట, కిర్లంపూడి పరిధిలోని ఏలేరు ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షులు ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ నీలం శ్రీను, బస్వా వీరబాబు వైస్ చైర్మన్ కంటే రామారావు, శరకణం వీర వెంకటరమణ లను



ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, చదరం చంటిబాబు , ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి) బస్వా వీరబాబు, వీరం రెడ్డి కాశిబాబు, భూపాలపట్నం ప్రసాద్, కంచుమర్తి రాఘవ, గ్రంథం ఈశ్వరరావు, జ్యోతుల రాంబాబు, బోదిరెడ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## ఫిజియోథెరపీ ఉచిత మెగా వైద్య శిబిరం

**ఆత్రేయపురం డిశంబర్ 17సూర్య న్యూస్** ఫిజియోథెరపీ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంకు చెందిన సామ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ అధినేత లండన్ ఫిజియోథెరపిస్ట్ మోహిత్ సీతల కళ్యాణ శత సేవ వేడుకలు సెంటర్ ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా పేద వలస కూలీలకు ఉచిత మెగా ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సులువైన వ్యాయామం ప్రతిరోజు చేసుకోవడం ద్వారా ఏ విధంగా పక్షవాతము మరియు మెడ భుజాలు కాళ్ల నొప్పుల భారి నుండి బయటపడవచ్చో ఫిజియోథెరపిస్ట్ మోహిత్ మరియు సాయి సీతలు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అనంతరం అవసరమైన వారికి అధునాతన పరికరాలతో అధునాతన ఫిజియో థెరపీ వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ జాదుగర్,అన్నపూర్ణ, ఉప్పుగంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





### భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా

## గ్రామ రెవెన్యూ సదస్సులు

**భూ సమస్యలకు సంబంధించి అర్జీలు స్వీకరించిన తహాశీల్దార్ వై నాగరాజు**

**దుత్తలూరు డిసెంబర్ 17 సూర్య న్యూస్** ఇటీవల దుత్తలూరు మండలంలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమాలు మేరకు మంగళవారం నందిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయం నందు అయ్యనపల్లికి సంబంధించి భూ రీ సర్వే సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యనపల్లికి చెందిన గ్రామ నివాసులు పాల్గొని, వారి పొలాలకి సంబంధించిన సమస్యల్ని అర్జీల రూపంలో స్థానిక తహాశీల్దార్ వై నాగరాజు కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తహాశీల్దార్ వారు మాట్లాడుతూ,భూ రీ సర్వే సదస్సు కార్యక్రమాల ద్వారా భూమి కలిగిన ప్రతి రైతుకు వారి పొలాలకి సంబంధించి ఏ సమస్య ఉన్నా పరిష్కరించుకోవడం కోసము ప్రభుత్వం ఇదొక మంచి అవకాశం కల్పించిందని తెలియజేశారు. ఇందులో భాగంగా ఈరోజు వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరిస్తానని తెలిపారు. అలాగే ఈ నెల 6వ తేదీ నుంచి మండలంలోని అన్నీ పంచాయతీల్లో భూ రీ సర్వే కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమాల్లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. తదనంతరం 18వ తేది నేడు దుత్తలూరు గ్రామ సచివాలయం బిట్ –1లో గ్రామ రెవెన్యూ సదస్సు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొల్లకాయల హజరత్తమ్మ, రెడ్లదిన్నె సర్పంచ్ ఉండేల నాగమ్మ, ఎంపిటిసి కొసినపోగు ఎస్తేరమ్మ, అలాగే రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.



### కేంద్రీయ విద్యాలయ్ కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు

## చర్యలు తీసుకుంటాం

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు డిసెంబర్ 17 సూర్య న్యూస్** నగరంలోని కేంద్రీయ విద్యాలయ్ కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని కేంద్రీయ విద్యాలయ్ లో విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ సమావేశాన్ని కమిటీ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ ఈ విద్యా సంవత్సరంలో జరిగే 10వ, 12వ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ అధ్యాపకులకు సూచిం చారు.. కేంద్రీయ విద్యాలయ్ లో విద్యను అభ్యసించే విద్యార్థులకు విద్యతో పాటు అన్ని మౌలిక వసతులను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.మౌలిక వసతుల కల్పనలో భాగంగా విద్యార్థుల కోసం పాఠశాల గ్రౌండ్ లో వాలీబాల్ కోర్టు, స్కేటింగ్ కోర్టు, క్రికెట్ ప్రాక్టీస్ కు సంబంధించి ఏర్పాటు చేసేందుకు తగిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు.. అలాగే విభిన్న ప్రతిభావంతులు అయిన విద్యార్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ నుండి ఫస్ట్ ఫ్లోర్ కు వెళ్లేందుకు ర్యాంపు ఏర్పాటు, మార్నింగ్ అసెంబ్లీలో విద్యార్థులు ప్రేయర్ చేసేందుకు వీలుగా ఒక ఓపెన్ షెడ్ ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.. ఒకేషనల్ కోర్సు ల్యాబ్ మంజూరు అయినందున,ఇందుకు సంబంధించి పరిపాలనా ఆమోదం కోరుతూ ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు..అలాగే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, మరమ్మత్తులు ఏవైనా ఉంటే వాటికి కూడా ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని, ఈ ప్రతిపాదనలను కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ద్వారా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు పంపి నిధులు మంజూరు కోరుతామని కలెక్టర్ తెలిపారు.కేంద్రీయ విద్యాలయ్ ప్రిన్సిపల్ పాయల్ ప్రియదర్శిని మాట్లాడుతూ విద్యాలయ ప్రగతికి మేనేజ్మెంట్ కమిటీ అందిస్తున్న సహకారం విలువైనదని ప్రశంసించారు.. తమ కేంద్రీయ విద్యాలయ్ పియం శ్రీ పథకం కింద ఎంపిక అయిందని తెలిపారు.. పాఠశాల ప్రగతి గురించి ప్రిన్సిపల్ కమిటీ సభ్యులకు పిపిటి ద్వారా వివరించారు.తొలుతగా కేంద్రీయ విద్యాలయానికి చేరుకున్న చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ కు విద్యాలయ్ %చీజజ% స్కౌట్స్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసరెడ్డి, పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సి. శ్రీనివాసరావు, కేంద్రీయ విద్యాలయ్ సిబ్బంది ఆంజనేయులు, హిమబిందు, నూర్ బాషా, షేక్షావలి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# దళిత స్మశాన వాటికకు 3 ఎకరాల కేటాయించాలి

### రోడ్డుకు అడ్డంగా నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలి

**సోమందేపల్లి నవంబర్ 17 సూర్య న్యూస్** ప్రభుత్వ భూముల సాగు దారులకు , నక్కల గుట్ట నివాస స్థలాల స్వాదీన అనుభవదారులకు చట్ట బద్ద హక్కులు కల్పించాలని,సోమందేపల్లి మండల కేంద్రంలోని దళితులకు స్మశాన వాటికకు 3 ఎకరాలు భూమి కేటాయింపు ,నిరూపయోగంగా ఉన్న మరుగు దొడ్లను ప్రజల సౌకర్యార్థం వినియోగం లోకి తేవడానికి అవసరం అయిన చర్యలు తీసుకోవాలని గ్రామ రెవిన్యూ సదస్సులో డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రంగప్ప,అధ్యక్షతన వ్యక్తిగత అర్జీలు మండల తహసిల్దార్ కు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ సోమందేపల్లి గ్రామానికి చెందిన భూమిలేని నిరుపేదలు గత పది సంవత్సరాల క్రితం నుండి పందిపర్తి పొలం సర్వే నంబర్ 384 నందు అసైన్మెంట్ మిగులు భూమిని సాగు చేస్తున్నారు. గత అధికారుల ఆదేశాల మేరకు సర్వే మండల అధికారులు పేదల సాగు హద్దులు గుర్తించి సర్వే చేశారు. సోమందేపల్లి పొలం సర్వే నంబర్ 744 నందు 40 సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం అప్పటి ప్రభుత్వం గాజుల కులస్తులు , దళితులకు 14 ఎకరాలు సాగు హక్కులు కల్పించింది.అదేవిధంగా మండల కేంద్రంలో ఇళ్ళు లేని పేదలు అనేక మార్లు అర్జీలు ఇచ్చి గత్యంతరం లేక నక్కల గుట్ట ప్రభుత్వ లే అవుట్ లో ఖాళీ స్థలం నందు వేలాది రూపాయలు అప్పు చేసి సొంత నిధులతో పునాదులు వేసుకోవడం జరిగింది, వీరందరికీ చట్టబద్ధంగా నిబంధనల ప్రకారం హక్కులు కల్పించి న్యాయం చేయాలని మండల తాసిల్దార్ వారిని వ్యక్తిగత అర్జీలతో డిమాండ్ చేయడం జరిగింది,అదేవిధంగా మండల కేంద్రంలోని వందల దళిత కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వీరి కుటుంబాలకు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సర్వే నంబర్ 700 నందు 3 ఎకరాలు స్థలం గుర్తించారు. అయితే హద్దులు ఏర్పాటు చేసి ఉపాధి హామీ నిధులు ద్వారా కాంపౌండ్ వాలు , నీటి బోరు సౌకర్యం కల్పించాలని కోరారు. ఇంకా గ్రామ పంచాయతీ లక్షలాది రూపాయలు నిధులు ద్వారా మరుగు దొడ్లు నిర్మించి దశాబ్ద కాలంగా నిరూపయోగంగా ఉన్నాయి , వాటిని వినియోగంలోకి తీసుకు రావడం ద్వారా ప్రయాణీకులకు మేలు చేకూరుతుందని తహసీల్దార్కు దృష్టికి తీసుకెళ్లారు.చివరిగా తాసిల్దార్ మాట్లాడుతూ సాగుభూములు , ఇండ్ల స్థలాలు విషయాలను పరిశీలించి హక్కు దారులకు న్యాయం చేస్తామని ప్రతి ఒక్కరి అర్జీ నమోదు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దళితుల స్మశాన వాటికకు అవసరమైన చర్యలకు గ్రామ పంచాయతీకి ఆదేశాలు ఇస్తామని , మరుగు దొడ్ల విషయం గ్రామ పంచాయతీ విస్తరణాధికారి తో మాట్లాడుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న జిల్లా కమిటీ సభ్యులు బెస్త కిష్టప్ప , కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య , జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వులు , కళ్ళు గీత కార్మిక సంఘం మండల నాయకులు ఈడిగ రామకృష్ణ , చేనేత మండల నాయకులు గంగరాజు , ఆవాజ్ మండల కార్యదర్శి మాబు , లబ్ధిదారులు వరలక్ష్మి ,జయమ్మ , సుశీల , అనిత , ముంతాజ్ , మహేష్ , అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.





### బాల్య వివాహాలు, పీసీ పీఎన్డీటీ చట్టంపై

## అవగాహన కార్యక్రమం

**గుంతకల్లు డిసెంబర్ 17 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదర్శాల మేరకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సూచనల మేరకు డాక్టర్ రఘునందన్ ఆధ్వర్యంలో గుంతకల్లులోని కేజీబీవీ మైనార్టీ స్కూల్ నందుబాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని తద్వారా ఎన్నో అనారోగ్య, కుటుంబపర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యాధికారి రఘునందన్ అన్నారు. బాల్య వివాహాలు, పీసీ పీఎన్టీటీ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ లింగ వివక్షత సరికాదని ఆడ, మగ పిల్లలను సమానంగా చూడాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్ మాట్లాడుతూ కొందరు గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని గర్భంలో ఉన్నది ఆడ శిశువని నిర్ధారించుకొని భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని వారు పీసీ పీఎన్డీటీ చట్టం కింద శిక్షార్హులన్నారు. ఆడ పిల్లలకు సరైన వివాహ వయసు రాకనే బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని ఆడపిల్లల చదువు, భవిష్యత్తు పాడవుతుందన్నారు. చిన్న వయసులో గర్భాదారణతో పుట్టబోయే పిల్లలో అనారోగ్య సమస్యలు ఉత్పన్నమై మృత శిశువులు జన్మించడం, పుట్టిన బిడ్డలో ఎదుగుదల లేకుండా పోవడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా జైలు శిక్ష, జరిమానా తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కేజీబీవీ స్కూల్ మరియు హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్ ,పద్మలత ,హెల్త్ సూపర్వైజర్ లతా ,ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



### గోరంట్ల మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**గోరంట్ల డిసెంబర్ 17 సూర్య న్యూస్** గోరంట్ల పట్టణ కేంద్రంలోని సంత మార్కెట్ నందు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఆత్మీయ సమావేశంలో మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గోరంట్ల మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులుగా మహబూబ్ బాషా, మండల ప్రధాన కార్యదర్శిగా ముద్దల వెంకటరమణప్ప, కోశాధికారి బాబాజాన్, తో పాటు 20 మందితో కమిటీ ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మండలంలోని ప్రతి ఒక్క కార్మికులకు ఏ సమస్య వచ్చినా మేము ముందుండి పరిష్కరిస్తామని అందరూ కలిసి మెలిసి ఉండాలని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాల కోసం కృషి చేస్తామని అలాగే సిఐటియు నాయకులు సూచన సలహాతో కార్మికులకు న్యాయం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూరు, నాగరాజు, శివప్ప, అల్లా ప్రకాష్,సురేష్, రామంజి,ప్రసాద్,నారాయణస్వామి,సలీం, బక్షు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తాం

### : కరు టూరి నరసింహారావు

### రావులపాలెం మండలం గోపాలపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు గా కరుటూరు నరసింహారావు ఏకగ్రీవం

**ఆత్రేయపురం డిశంబర్ 17సూర్య న్యూస్ :** డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,కొత్తపేట నియోజక వర్గంలోనూ, ఆత్రేయపురం, కొత్తపేట, రావులపాలెం, ఆలమూరు, మండలాలలో ఇటివల జరిగిన సాగునీటి సంఘాలు 14 తారీకు జరిగిన ఎన్నిక ల్లో 95 శాతంఏకగ్రీవం కాగా దాదాపు అన్ని స్థానాల్లోను సాగు నీటి సంఘాధ్యక్షులు, ఉపాధ్యక్షులు గా కూటమి నేతలు గెలుపొందారు. ఈ సాగునీటి సంఘాల అధ్యక్షులు డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్షులను ఎన్నుకొనే క్రమంలో 17 తారీకు మంగళ వారం స్థానిక రావుల పాలెం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎన్నికల అధికారి అధ్యక్షతన కొత్తపేట ఆర్డిఓ గోపాలపురం డీ సీకి ఎన్నికల అధికారిగా పి.శ్రీకర్, అసిస్టెంట్ రిటర్న్ అధికారిగా ఆత్రేయపురం తహసిల్దార్ పి రాజేశ్వరరావు , ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగగా గోపాలపురం సాగునీటి సంఘాల అధ్యక్షులు కరటూరి నరసింహారావు , ఉపాధ్యక్షులుగా మై గాపుల పుష్పావతిని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.ఈ సందర్భంగా కరటూరి నరసింహారావు మాట్లాడుతూ రైతులకు ఆయకట్టు పరిధిలో సాగునీటి ఇబ్బందులు తొలగించి చివరి భూములకు నీరందించేలా పర్యవేక్షణ చేసేందుకు కార్యాచరణ రూపొందించి,పంట కాలువల, మురుగు కాలువల మరమ్మతులు, రైతుల సమస్యలను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పరిధిలో ఆయా గ్రామాల కూటమి నాయకులు (తెలుగుదేశం, జనసేన బిజెపి) అధిక సంఖ్యలో పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన అద్యక్ష్యులను, ఉపాధ్యక్షులను, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు.





# ఇక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే పరిటాల సునీత ఉన్నారు

### అది మర్చిపోయి గతంలో లాగా నిర్లక్ష్యంగా ఉండొద్దు.. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదు

### బండమీదపల్లి రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పరిటాల సునీత...సీపీ రోడ్లు, గోకులం షెడ్లను ప్రారంభించిన సునీత

**శ్రీ సత్యసాయి బ్యూరో నవంబర్ 18 సూర్య న్యూస్ :** రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉండేది చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యేగా ఉన్నది పరిటాల సునీత అన్నది మర్చిపోవద్దన్నా రు. గత ప్రభుత్వంలో లాగా ఇష్టానుసారం రైతుల్ని, ప్రజల్ని ఇబ్బందులు పెడుతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. రాప్తాడు మండలం బండమీదపల్లి పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. రెవెన్యూ అధికారులతో కలసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రధానంగా మ్యుటేషన్స్, సర్వే సమస్యలతో పాటు రస్తా వివాదాలు, ఆన్ లైన్ లో మార్పులు చేర్పులు, భాగ పరిష్కారాలలో తలెత్తిన వివాదాలకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని.. ఏదో మొక్కుబడిగా అర్జీలు స్వీకరించాం.. అయిపోయిం దన్నట్టుగా ఉండకూడదన్నారు. గ్రామాల్లో రైతులు కూడా చిన్న చిన్న సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించు కోవాలన్నారు. అలా కాకుండా ఒక్కసారి పరిష్కారం కాలేదని కోర్టులకు వెళ్తే ఇరువురు నష్టపోతారన్నారు. దీని వలన సమయం వృథా అవుతుందన్నారు. గత ప్రభుత్వంలో అధికారుల నిర్లక్ష్యం వలన సమస్యలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. ఇక నుంచి రెవెన్యూ అధికారులు ఎక్కడా నిర్లక్ష్యం వహించిన తగిన చర్యలు ఉంటాయన్నారు. భూసమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా సీరియస్ గా ఫోకస్ పెట్టారని.. ఏ చిన్న తప్పును కూడా ఉపేక్షించేది ఉండదన్నారు. ఆన్ లైన్ లో తప్పిదాలను వెంటనే సరిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో కక్షపూరితంగా రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారని అలాంటివన్నీ త్వరలోనే పునరుద్ధరిస్తామన్నారు. మరోవైపు ఇళ్ల స్థలాలు లేని వారికి కూడా త్వరలోనే పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామన్నారు. గ్రామంలో ధ్యాన మందిరం కోసం స్థలం కావాలని అడిగారని.. అనువైన ప్రాంతంలో ఐదు సెంట్ల స్థలం సేకరించాలని తహసీల్దార్ కు సూచించారు.







**సీపీ రోడ్లు, గోకులం షెడ్లు ప్రారంభం...** బండమీదపల్లి గ్రామంలో 25లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి రోడ్డు నిర్మాణ తీరుపై ఆరా తీశారు. అలాగే 2.30లక్షలతో నిర్మించిన గోకులం షెడ్లను కూడా ఆమె ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు కనిపిస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఎక్కువగా నిధులు తీసుకొచ్చి.. గ్రామాల్లో అవసరమైన పనులు చేపడుతామన్నారు.

# హాస్టళ్లలోకి బయట ఆహారం రానివ్వొద్దు

**రాంపురం గురుకుల పాఠశాల విద్యార్థినుల ఆరోగ్యంపై ఆరా**

**డిశ్చార్జి చేసినా హాస్టల్ లో వైద్య సిబ్బంది పర్యవేక్షణలోనే ఉంచాలని**

**ఆదేశించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**


**పెనుకొండ నవంబర్ 17 సూర్య న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లోకి బయట ఆహారాన్ని తీసుకుకరానివ్వొద్దని బీసీ సంక్షేమ శాఖాధికారులు, హాస్టల్ సిబ్బందిని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఈ మేరకు సోమవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం రాంపురం బీసీ గురుకుల పాఠశాలకు చెందిన 13 మంది బాలికలు స్వల్ప అసస్థతకు గురయ్యారు. రాంపురం ప్రాథమిక వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అందజేసిన అనంతరం మంగళవారం ఉదయం వారిని డిశ్చార్జి చేశారు. విషయం తెలుసుకున్న మంత్రి సవిత,విద్యార్థినులతోనూ, వైద్యులతోనూ, గురుకుల సిబ్బందితోనూ ఫోన్లో మాట్లాడారు. కలుషిత ఆహారం తీసుకోవడం వల్లే విద్యార్థినులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారని మంత్రితో వైద్యులు తెలిపారు. విద్యార్థినులంతా కోలుకున్నారని, వారిని డిశ్చార్జి చేశామని వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం హాస్టల్ లోనే విద్యార్థినులు విశ్రాంతి తీసుకుంటున్నట్లు గురుకుల సిబ్బంది తెలిపారు. బాలికలను డిశ్చార్జి చేసినా హాస్టల్ లోనే వైద్యుల పర్యవేక్షలోనే ఉంచాలని, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితి నివేదికలు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. గురుకుల పాఠశాలల మిగిలిన విద్యార్థినుల పరిస్థితిపైనా మంత్రి ఆరా తీశారు. వారంతా బాగున్నారని, ఆదివారం కావడంతో, హాస్టల్ చుట్టు పక్కల ఉన్న షాపుల నుంచి కూడా ఆహార పదార్థాలను కొనుగోలు చేసి విద్యార్థినులు తిన్నారని తెలిపారు. అటువంటి వారే అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. దీనిపై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం చేశారు. హాస్టల్ లోకి బయట ఆహారం తీసుకురానివ్వొదని ఆదేశించారు. విద్యార్థినులను ఎట్టి పరిస్థితుల్లోనూ హాస్టల్ నుంచి బయటకు వెళ్లనీయొద్దని మంత్రి సవిత ఆదేశించారు.




# ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు విరాళం

**ఐదు బుధవారాలు చేస్తే చాలు కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవం**

**ఆత్రేయపురం డిశంబర్ 17సూర్య న్యూస్ :** ప్రపంచ ప్రత్యేక ఆలయంగా పేరుగాంచిన ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు విరాళం అందజేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐదు బుధవారాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే కలియగా దైవముగా పిలవబడే ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామికి గుంటూరు జిల్లా,తాడేపల్లి కి చెందిన ఆత్మూరి భార్గవ స్వామి వారిని దర్శించుకుని అన్నదాన పథకమునకు రూ.10,116 రూపాయలు ఆలయ అధికారులకు విరాళంగా అందజేశారు. దాతలకు ఆల ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, అర్చక స్వాములు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి చిత్రపటం శేష వస్త్రం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.




## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే

# మానవతా ధ్యేయం

**మానవతా చైర్మన్ జొన్నలగడ్డ**

**గోపాలపురం డిసెంబర్ 17 సూర్యన్యూస్:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవతా ధ్యేయం అని మానవతా చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు అన్నారు. మంగళవారం. మండలంలో" మానవత స్వచ్ఛంద సేవా సంస్థ" ఆధ్వర్యంలో పెద్దగూడెం నకు చెందిన దర్శిపోము వెంకట్ 32 సంవత్సరాలు. "మానసిక రోగి" వైజాగ్ మెంటల్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ జరుగుచున్నది. వైద్య ఖర్చుల నిమిత్తం మానవత సంస్థ రూ 3,000 మానవత చైర్మన్ జొన్నలగడ్డ. రాంబాబు,రూ 1,000, శర్వాణి స్కూల్ ప్రిన్సిపాల్ మరియు మానవత వైస్ ప్రెసిడెంట్. రూ 1,000 మొత్తంగా రూ 5,000 మానవత సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా బుచ్చియ్యపాలెం గ్రామానికి చెందిన కళేరావు బోధమ్మ వయసు 82 సంవత్సరాలు కాలు విరిగిపోయినది. వైద్య ఖర్చులు రూ 4,000 అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవత ధ్యేయమని, మానవసేవే మాధవ సేవని, రామచంద్రా రెడ్డి ఆశయాలు మేరకు ఆపదలో ఉన్నవారికి ఒక్క కన్నీటి బొట్టు అయినను తుడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పప్పు సత్య కృష్ణారెడ్డి, కో-చైర్మన్ నెల్లి చంద్రశేఖర్ , కృప వరప్రసాద్ రెడ్డి,కొడవటి చిన్న వెంకటేశు,చాపల రవి, దున్న వెంకట్, సిఆర్పి కొయ్య నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫోరం నేషనల్ వైస్ చైర్మన్ గా

# డా. బిఎస్. కృష్ణారెడ్డి నియామకం

**గుంతకల్లు డిసెంబర్ 17 సూర్య న్యూస్ :** జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి (నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫోరం) ఇండియన్ బోర్డ్ సమావేశం నందు నేషనల్ చైర్మన్ మరియు సీఈఓ తూము రామచంద్ర నాయుడు అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, డాక్టర్ బి ఎస్. కృష్ణారెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగిస్తూ, నేషనల్ వైస్ చైర్మన్ గా ఇండియన్ బోర్డ్ డైరెక్టర్ల సమావేశంలో ఎన్నుకున్నారు. డాక్టర్ బి.ఎస్. కృష్ణారెడ్డి చేసిన సేవలను గుర్తించి అనంతపురం జిల్లా అధ్యక్షులుగా,రాష్ట్ర అధ్యక్షులుగా,జాతీయ కార్యదర్శిగా,నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫోరం నందు అనేక పదవులు పొంది పేద ప్రజలకు న్యాయం చేయడం జరిగిందని. అనంతపురం జిల్లా మరియు సత్యసాయి జిల్లా రాష్ట్రంలోనే అనేక సమస్యలపై పోరాటం చేసి బాధితులకు న్యాయం చేసిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారని, కరోనా సమయంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫోరం తరపున కెనడా యూనివర్సిటీ నుండి పబ్లిక్ సర్వీస్ నందు డాక్టరేట్ పొందారని,రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగిస్తూ, జాతీయ ఉపాధ్యక్షులుగాఎందుకన్నందుకు, నేషనల్ చైర్మన్ మరియు సీఈఓ తూము రామచంద్ర నాయుడు కి నేషనల్ బోర్డు డైరెక్టర్లకు, అనంతపురం జిల్లా సత్యసాయి జిల్లాల హ్యూమన్ రైట్స్ సభ్యుల తరపున సంతోషం వ్యక్తపరుస్తున్నాం.



# రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు డిసెంబరు17సూర్య న్యూస్** రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు..మంగళవారం కర్నూలు రూరల్ మండలం రుద్రవరం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలతో మాట్లాడారు.. భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోవాలని సూచించారు..పాస్ బుక్ మ్యుటేషన్, సర్వే, లాంటి సమస్యలను యూజర్ ఛార్జ్ ఫీజు లేకుండా ఆన్లైన్ లో నమోదు చేసి పరిష్కారం చూపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలకు సూచించారు..అనంతరం తహశీల్దార్, సిబ్బందితో మాట్లాడుతూ ఎన్ని అర్జీలు వచ్చాయి..? ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేశారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వాటికి ఫీల్డ్ ఎంక్వైరీ చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.. అర్జీలను ఆన్లైన్ లో నమోదు చేసి ప్రింటెడ్ రశీదు ఇవ్వాలన్నారు..నెలలోపు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామానికి స్మశాన వాటిక కావాలని ప్రజలు విజ్ఞప్తి చేయడంతో అందుకు సంబంధించి తగిన ప్రతిపాదనలు పంపాలని ఇంఛార్జి తహశీల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో కర్నూలు రూరల్ ఇంఛార్జి తహశీల్దార్ వెంకటలక్ష్మి ,సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.





## రోడ్డుకు అడ్డంగా నిర్మిస్తున్న....

# అక్రమ ఇంటి నిర్మాణాన్ని తక్షణం ఆపాలి

**నక్కలగుట్ట కాలనీవాసులు రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ కు వినతి**

**సోమందేపల్లి నవంబర్ 17 సూర్య న్యూస్** సోమందేపల్లి గ్రామం లోని నక్కలగుట్ట (చౌడేశ్వరి కాలనీ) లో సచివాలయం కి గల రోడ్డు ను అక్రమంగా , దౌర్జన్యంగా వైసీపీ మండల సచివాలయ కన్వీనర్ , సోమందేపల్లి మండల మైనారిటీ సెల్ నాయకుడు ఇమావలి అనే వ్యక్తి రోడ్డు కు అడ్డంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. తద్వారా కాలనీ వాసులకు రాక పోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున ఈ నక్కలగుట్ట చౌడేశ్వరి కాలనీ వాసుల సమస్య ను తమరు. దృష్టికి తీసుకొస్తున్నాము,తక్షణమే అక్రమ నిర్మాణంపై సచివాలయానికి,అలాగే హిందూ దేవాలయాలు అయినటువంటి నాగులకట్టకు, శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి, రాకపోకలకు ఇబ్బంది లేకుండా ,అక్రమంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని రోడ్డు స్థలాన్ని కాపాడాలని సోమందేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సులో అర్జీ ఇవ్వడం జరిగింది. 11 కెవి విద్యుత్ లైన్ కింద అక్రమంగా నిర్మిస్తున్న వ్యక్తులపై తక్షణం తమరు.వెంటనే చర్యలు తీసుకోవాలని సవినయంగా తమరుకు రెండు చేతులు జోడించి విన్నవించుకుంటున్నామని, చౌడేశ్వరి కాలనీ వాసులు రెవెన్యూ సదస్సులో అర్జీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





# అపరిచిత వ్యక్తుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**సీఐ విద్యాసాగర్**

**ఆత్రేయపురం డిశంబర్ 17సూర్య న్యూస్ :** విద్యార్థులకు ఏ సమస్య అయినా పోలీస్ సిబ్బంది క్షణాల్లో మీ ముందుంటుందని రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ అన్నారు. మంగళవారం సిఐ సి.హెచ్ విద్యాసాగర్ ర్యాలీ గ్రామ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ విద్యాసాగర్ విద్యార్థులతో మాట్లాడారు.మత్తు పదార్థాలకు బానిస కాకూడదన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులు మంచిగా నడుచుకోవాలన్నారు. తల్లితండ్రులు విద్య నేర్పే గురువుల పట్ల ఆ గౌరవంగా ఉండకుండా, మంచి ప్రవర్తనతో గౌరవిస్తూ మెలగాలన్నారు. మహిళకు రక్షణ కోసం సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు ఏదైనా అసౌకర్యం కలిగినట్లయితే వెంటనే పోలీసు వారికి విషయం వెంటనే పోలీస్ సిబ్బంది వచ్చి చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. తల్లితండ్రులు జన్మనిస్తారని, విద్య నేర్పేగురువులు మనకు జీవితంలో ఎలా ఎదగాలో మనకు పాఠాలు నేర్పిస్తూ సమాజంలో ఎలా బ్రతకాలో దారి చూపుతారని గుర్తు చేశారు. దైవాన్ని ఎలా పూజిస్తూ నమ్ముతాము అలాగే తల్లితండ్రులను గురువులను గౌరవించుకోవాలన్నారు. ఈ విషయాలన్నీ ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహిస్తూ, మంచి మార్గాన్ని ఎన్నుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు

# మెరుగైన వైద్య సదుపాయం అందజేయండి

**వైద్యులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు డిసెంబరు 17 సూర్య న్యూస్** రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వైద్యులను ఆదేశించారు. ఓర్వకల్లు మోడల్ పాఠశాల విద్యార్థులు తమ గ్రామం నుండి ఆటోలో వెళ్తూ రోడ్డు దాటుతున్న సమయంలో ఆటోను లారీ వెనుక నుండి ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది.. ఈ ప్రమాదంలో 5 మంది విద్యార్థులకు గాయాలు అయి, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో కలెక్టర్ గాయపడిన విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గాయపడిన విద్యార్థులను పరామర్శించారు..విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు..విద్యార్థుల ఆరోగ్యం బాగుందని, సుమంత్ అనే ఒక విద్యార్థి తలకు, పొట్టకు గాయాలు అయ్యాయని, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్లు కలెక్టర్ కు వివరించారు.. మిగతా విద్యార్థులు, ఆటో డ్రైవర్ కు ఎటువంటి ప్రమాదం లేనప్పటికీ వారిని వెంటనే డిశ్చార్జ్ చెయ్యకుండా ఒక రోజు మొత్తం అబ్జర్వేషన్ లో ఉంచి, తగిన వైద్యసేవలు అందచేయాలని కలెక్టర్ డాక్టర్లకు సూచించారు..వీరి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఈఓ శామ్యూల్ పాల్, ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీ డా.రామకృష్ణ, వైద్య సిబ్బంది ఉన్నారు.





# నీటి సంఘం డిస్టిబ్యూటరీ కమిటీ చైర్మన్లను అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం డిశంబర్ 17సూర్య న్యూస్ :** నీటి సంఘం డిస్టిబ్యూటరీ కమిటీ చైర్మన్ లుగా ఎన్నికైన గోపాలపురం కి చెందిన, అధ్యక్షులు కరుటూరి నరసింహారావు,కొత్తపేటకు చెందిన చవల జగన్నాథం, ఆలమూరుకు చెందిన మెర్ల గోపాలస్వామి లను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వాడపాలెం కార్యాలయం అభినందించారు. చైర్మేన్ వైస్ ఛైర్మన్ లను ఎమ్మెల్యే సత్యానందరావు దుశ్శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# మందకృష్ణ మాదిగ జిల్లా పర్యటన విజయవంతం చేయాలి

**గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ**







**ఉదయగిరి డిసెంబర్ 17సూర్య న్యూస్** ఎస్సీ వర్గీకరణ అమలు కై నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం టౌన్ లోని ఏబీఎం చర్చి నందు ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పీ నియోజకవర్గ స్థాయి సమావేశం ఎంఎస్పీ సీనియర్ నాయకులు బెజవాడ బాలగురవయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ , సీనియర్ నాయకులు బకీరు జాషువా మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ సాధన కొరకు ముప్పై సంవత్సరాలనుండి అలుపెరుగని పోరాటం చేసి ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్య మందకృష్ణ మాదిగ పోరాటానికి నిదర్శనమని అన్నారు .అలాంటి నాయకుని నాయకత్వంలో పని చేయడం గర్వాంగా ఉందని ఎస్సీ వర్గీకరణ పై మాలల్లో కొంతమంది చేస్తున కుట్రను మాదిగలు తిప్పికొట్టాలని, అందుకు డా బిఆర్ అంబేద్కర్ నిజమైన వారసులైతే, ఎస్సీ వర్గీకరణ మీ మాటలు ఎందుకు సాధించిన రిజర్వేషన్లు సమానంగా పంచుకునే కాడ సహకరించండి, లేదంటే మీరు ఒంటరి వారవుతారని హెచ్చరించారు. అదేవిధంగా మాదిగలు గ్రామస్థాయిలో ప్రతీ మాదిగ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని మందకృష్ణ మాదిగ నెల్లూరు జిల్లా పర్యటన ఎప్పుడు వచ్చిన మాదిగ పెద్దలు, మాదిగ విద్యార్థులు, మహిళలు, యువకులు ఉదయగిరి నియోజకవర్గం బిట్- 1 నాలుగు మండలాల నుండి వేలాది మంది ఆ సభకు తరలి వచ్చేవిధంగా మాదిగలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం ఉదయగిరి నియోజకవర్గంలోని నాలుగు మండలలాకు ఇన్చార్జులను నియమించడం జరిగింది .ఈ మేరకు దుత్తలూరు మండల ఇన్చార్జులుగా యద్దనపూడి రమణయ్య మాదిగ, కో ఇన్చార్జ్ బర్రె అర్జున్ మాదిగ, సీతారామపురం మండల ఇన్చార్జీలుగా బబెజవాడ బాల గురవయ్య మాదిగ,కో ఇన్చార్జ్ కొడవటికంటి కిరణ్ మాదిగ, గొల్లపల్లి రమేష్ మాదిగ, ఉన్నెమద్దల గురవయ్య మాదిగఉదయగిరి మండల ఇన్చార్జీలుగా గొల్లపల్లి మోహన్ మాదిగ, కో ఇన్చార్జ్ గొల్లపల్లి వెంకటేష్ మాదిగ, కె అశోక్ కుమార్ వరికుంటపాడు మడల ఇన్చార్జీలుగా గంగపట్ల సింహాద్రి మాదిగ, కో ఇన్చార్జీలు బక్కా శ్రీను మాదిగ, తాతిపూడి మోసె మాదిగలను ఇన్చార్జీలు కో ఇన్చార్జీలుగా నియమించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాతపూడి డేవిడ్ మాదిగ, గున్న బాబు మాదిగ, సిహెచ్ బొజ్జయ్య మాదిగ,వడ్లపల్లి తిరుపతి మాదిగ తదితరులు పోల్గొన్నారు.

సూర్య

బుధవారం 18 డిసెంబర్, 2024

# 42 వ జాతీయ దినోత్సవం కార్యక్రమం

**చాగల్లు డిసెంబర్ 17 సూర్య న్యూస్ :** వ్యక్తిగతంగా సాధించలేని సమస్యలను సంఘటితంగా మాత్రమే సాధించగలరని చరిత్ర తెలియజేస్తుందని చాగల్లు మండల ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి కే ఎస్ ఎన్ మూర్తి







అన్నారు. మంగళవారం 42వ జాతీయ పెన్షన్ దినోత్సవం సందర్భంగా చాగల్లులోని అంబేద్కర్ రీడింగ్ భవనంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అన్నారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ ఆత్మగోరవం హక్కులకు కారుకులైనటువంటి డి ఎస్ నకారా, వై వి చంద్ర చూడ్ లకు ఘనంగా నివాళులర్పించారు. తోలుత సంఘం అధ్యక్షులు కోడి నాగేశ్వరరావు విడియో సందేశం సభ్యులకు వినిపించారు. అనంతరం సంఘ సభ్యులు జగత సత్యనారాయణ నాగలక్ష్మి దంపతులు ఆర్థిక సహకారంతో సంఘం లోని సీనియర్ సభ్యులు ఆకుమర్తి సంతోష్ కుమారి బొల్లిపో ఇమ్మనియమ్మ, కె ఎస్ ఎన్ మూర్తి బి కృష్ణమూర్తి నలుగురుకి నూతన వస్త్రాలు జ్ఞాపకం తో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పిఆర్సీని ప్రకటించాలని డి ఆర్ బకాయిలు చెల్లంచాలని పెంఛన్ పుస్తకంలో స్పౌజ్ వివరాలను నమోదు చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో దేగల నాగేశ్వరరావు, ఆత్కూరి రామారావు, గంజి డేనియల్ దాసరి నాగేశ్వరరావు, వెత్సా గంగాధరం సోల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కొళాయి కనెక్షన్లకు డిపాజిట్లు చెల్లించండి

**- పంచాయితీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్**

**సాధారణ సమావేశంలో పలు పలు సమస్యలకు తీర్మానం**



**హొలగుంద డిసెంబర్ 17 సూర్య న్యూస్:** మేజర్ గ్రామపంచాయతీ హొళగుంద నందు అక్రమంగా ఉన్న కొళాయి కనెక్షన్లకు వినియోగదారులు వెంటనే డిపాజిట్లు చెల్లించాలని గ్రామ సర్పంచ్ చలువాది రంగమ్మ మరియు పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో వారు గ్రామ వార్డు మెంబర్లతో కలిసి పలు సమస్యలపై తీర్మానాలు గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటిదాకా సుమారుగా 947 అక్రమ కొళాయి కనెక్షన్లు కలిగి ఉన్నారని తాము చేపట్టిన సర్వేలో భాగంగా వెలుగులోకి వచ్చాయని అన్నారు. ఆయా అక్రమ కనెక్షన్ దారులు కచ్చితంగా ఇప్పటినుండి కొళాయి కనెక్షన్లకు 2000 రూపాయలు చెల్లించి పంచాయతీకి సహకరించాలని లేకపోతే అలాంటివారి కొళాయి కనెక్షన్లను రద్దు చేయిస్తామని అన్నారు. అంతేకాకుండా దీనిపై ఇప్పటికే నిర్మాణం చేసినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా అక్రమ కొళాయి కనెక్షన్ల నుండి ప్రస్తుతం ఏడాదికి 7 లక్షల రూపాయల పంచాయతీ ఆదాయం నష్టపోతోందని అందువల్ల వారి నుండి డిపాజిట్ రూపంలో 2000 రూపాయలు తీసుకొని ఆ రుసుమును గ్రామంలో మరొక ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించేందుకు వాటిని ఉపయోగిస్తున్నట్లు ఆయన అన్నారు. అలాగే గ్రామంలో పలు ఏరియాలలో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం కోసం దరఖాస్తులు అందాయని, అంతేకాకుండా స్థానిక ఈ బీసీ కాలనీలో విద్యుత్ స్తంభాలకు నూతన వైరును ఏర్పాటు చేసేందుకు వార్డు మెంబర్లు దరఖాస్తును అందించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే విద్యుత్ దీపాల కోసం 50 స్తంభాలు వచ్చాయని వాటికి విద్యుత్తీగలు లేకపోవడంతో స్తంభాల ఏర్పాటు చేయలేకున్నామని అందుకే విద్యుత్ ఏఈ ఓబుళమ్మకు విద్యుత్ కోసం పంచాయతీ తరపున కోరమని విద్యుత్ తీగలు వచ్చిన వెంటనే ఆయా కాలనీలలో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అలాగే వచ్చిన వినతులను పరిష్కరించి గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు హమీద్, అబ్దుల్ రెహమాన్, సుభాన్ ,ఖాదర్, రవి,శశి కుమార్, చిన్నమల్లయ్య, వీరేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

**రైతులు,భూ యజమానులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి**

**డిప్యూటీ తహసీల్దారు నిజాముద్దీన్**

**హొళగుంద డిసెంబర్ 17సూర్య న్యూస్:** రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు





నిర్వహిస్తోందని, ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హొళగుంద డిప్యూటీ తహసీల్దారు నిజాముద్దీన్ అన్నారు. రెవిన్యూ సదస్సులో భాగంగా మంగళవారం మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 12 అర్జీలు, సాధారణ సేవలైన కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి 24 అర్జీలు అందినట్లు డిప్యూటీ తహసిల్దార్ నిజాముద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పెట్టుకున్న అర్జీలకు ఆన్లైన్ నందు నమోదు చేసి అర్జీదారులకు రసీదులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి అర్జీని సునిశితంగా పరిశీలించి, విచారించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు, భూ యజమానులు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ప్రహ్లాద,దామోదర్, తెదేపా సీనియర్ నాయకుడు శేషప్ప, సత్యనారాయణ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# 5వ వార్డ్ నందు స్పీడ్ బ్రేకర్ మరమ్మత్తు చేయాలని – ఎస్డీపీఐ డిమాండ్

**హొళగుంద డిసెంబర్ 17సూర్య న్యూస్:** హొళగుంద మండలం ఎస్డీపీఐ ఆలూరు అసెంబ్లీ ఆదేశాల మేరకు హొళగుంద గ్రామంలో 5వ వార్డు నందు పెద్ద మసీదు వెనకాల స్పీడ్ బ్రేకర్ చాలా ఎత్తుగా ఉండటం వలన వాహనాలు రాక పోకలకు చాలా ఇబ్బంది కరంగా మారింది. అంతేకాకుండా నిత్యవసర సరుకులు పంపిణి చేస్తున్నటువంటి ప్రభుత్వ వాహనము ఆ స్పీడ్ బ్రేకర్ దాటి వెళ్లడం లేదు అంతేకాకుండా కార్లు తిరుగుటకు చాలా ఇబ్బందికరంగా ఉంది. అంతేకాకుండా పలుసార్లు వాహనాలు స్పీడ్ బ్రేకర్ నందు ఇరుక్కుపోవడం కూడా జరిగింది. అందువలన అక్కడి వీధి ప్రజలు స్పీడ్ బ్రేకర్ దగ్గరే వాహనాలు నిలబెట్టి అక్కడికే వెళ్ళి నిత్యవసర సరుకులను తీసుకోవడం జరుగుతుందనీ అన్నారు .అందువలన అక్కడున్న ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని తక్షణమే బ్రేకర్కు ఇరువైపులా కాంక్రీట్ వేసి వాహనాలు తిరుగుటకు






అనుకూలంగా చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, సర్పంచ్ చలపతి రంగమునకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీపీఐ అధ్యక్షులు వాజిద్ కార్యదర్శి మైపుస్ ,అబ్రార్, కైఫ్ ,ఆరిఫ్, ఇస్మాయిల్ , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నతికి తల్లిదండ్రుల పెంపకమే కారణం

**ఘనంగా పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ వార్షికోత్సవం**

**మచిలీపట్నం డిసెంబర్ 17 సూర్య న్యూస్:** ఏ తల్లిదండ్రులైతే వారి పిల్లలతో అత్యధిక సమయం గడుపుతారో అలాంటి పిల్లలు ఉన్నత విద్యావంతులై అత్యున్నత శిఖరాలకు





చేరుకుంటారని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. స్థానిక పీఎం కేంద్రీయ విద్యాలయ వార్షికోత్సవ వేడుకల్లో సోమ వారం రాత్రి ఆయన ముఖ్యఅ తిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు విలువలు పెంపొందించాలన్నా , ఉన్నత విద్యావంతులు కావాలన్నా తల్లిదండ్రులు వారి విలువైన సమయాన్ని పిల్లలతో గడపాల్సి ఉందన్నారు. ఏ విద్యార్థి అయితే పట్టుదల లక్ష్యం మీద గురి కలిగి ఉంటారో అలాంటి పిల్లలు ఆశించిన లక్ష్యాలను చేరుకుంటారన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు మంచి అలవాట్ల తో పాటు డ్రగ్స్ లాంటి మహమ్మారి బారిన పడకుండా నిత్యం వారి కదలికలను గమనిస్తూ ఉండాలన్నారు. బెల్ కంపెనీ ఏజీఎం డి సహదేవుడు మాట్లాడుతూ నిరంతర శ్రమ, లక్ష్యం మీద గురి ఉన్నవారు అత్యున్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. ప్రిన్సిపల్ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ అలరించాయి. చిన్నారుల స్వాగత గీతాలు ఆద్యంతం అందరినీ ఆనంద డోలికల్లో ముంచెత్తాయి.. సిబిఎస్ఈ పరీక్ష ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందికి , విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బహుమతులు అందజేశారు.

# కిసాన్ మేళాలో పాల్గొనండి

**రుద్రవరం డిసెంబర్ 17 సూర్య న్యూస్** కిసాన్ మేళా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి బివి నాగేంద్ర ప్రసాద్ కోరారు.




మంగళవారం ఆయన మాట్లాడుతూ 18 బుధవారం రోజున ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నూనెపల్లె ఆవరణంలో నిర్వహించుచున్న కిసాన్ మేళా ను రుద్రవరం మండలంలోని రైతులు పాల్గొన వలసిందిగా కోరారు. కోటకొండ, శ్రీరంగాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించామన్నారు. రైతులకు పలు సూచనలు తెలియజేశారు. ఖరీఫ్ లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు మళ్లీ రబీ సీజన్లో మళ్లీ మొక్కజొన్న సాగు చేయడం వలన భూసారం తగ్గిపోయి పోషక లోపాలు మరియు తెగులు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కావున రైతులు పంట మార్పిడి పాటించాలని సూచించారు. రబీలో సాగు చేసే వరికి పంటల బీమా కొరకు ఈనెల 31 వ తారీకు వరకు ఒక ఎకరాకు 126 రూపాయలు చొప్పున బీమా ప్రీమియం చెల్లించుటకుట కొరకు గడువు ఉందని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రబీలో సాగుచేసిన పంటలను కచ్చితంగా ఈ క్రాఫ్ బుకింగ్ చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రైతు సేవ కేంద్రాలలో రసాయనిక ఎరువులు అందుబాటులో ఉంచామని ఎరువులు కావలసిన రైతులు రైతు సేవ కేంద్రాల సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు, రేవతి శ్రీకాంత్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు లో రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు

**యాడికి డిసెంబర్ 17 సూర్య న్యూస్** మండలంలోని కోన ఉప్పలపాడు గ్రామం నందు నిమ్మ పంటలు మేలైన యాజమాన్య పద్ధతుల అవగాహన శిక్షణ కార్యక్రమం ఉద్యాన శాఖ అధికారిని ఉమాదేవి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేకులకుంట వ్యవసాయ క్షేత్రం నుండి వచ్చిన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నిమ్మలో వచ్చే వేరుకుల్లు తెగులు బంకు తెగులు నల్లమంగు , పులుసు పురుగు , శంకు తెగులు మొదలైన వాటి గురించి నివారణ చర్యలు గురుంచి వివరించడం జరిగినది, వేరుకుళ్ళు తెగులు నీటి తడుల వ్యత్యాశములు ద్వారా సోకుతుందని దీనిని తొలి దశలోనే గుర్తించి నిర్వహణ పద్ధతుల నివారించవచ్చని తెలిపారు, వేరు కుళ్ళు తెగులు నివారణకు పచ్చి ఆకు ఎరువులు





, జనుము పిల్లిపేసర ,తంగేడు వాటిని పాదులోని మట్టిని తీసి ఆకులను పరచి వాటి పై ఎస్.ఎస్.పి చెట్టుకి ఒక కిలో చొప్పున వేసి తీసిన మట్టిని మరల కప్పాలి , పచ్చి రొట్టెల వలన భూమి లోని సూక్ష్మజీవులు ముఖ్యంగా ట్రైకోడెర్మా సంఖ్య పెరిగి జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా తెగులను అరికట్టవచ్చు , ఎం 45 లేదా బావిస్టన్ మూడు గ్రాములు ఒక లిటర్ నీటికి కలిపి పది నుంచి 12 లీటరు నీటిని చెట్టు పాదుల్లో పోయవలెను, బంక తెగులు నివారణకు అలైట్ 2 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా రిడోమిల్ గోల్డ్ స్ప్రే చేయవలెను, నల్లమంగుకు ఓమైట్, కెమైట్, అబాసిన్ లేదా మెజిస్టర్ను , పులుసు పురుగు నివారణకు మొదటగా గోన పట్ట తో చెట్టుకు రుద్ది మినరల్ ఆయిల్ 5 ఎం.ఎల్ పూయాలి, నిమ్మలో పూతరాలకుండా ఉండుటకు ప్లానోఫిక్స్ ఒక ఎం.ఎల్ , 4.5 లీటరు కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు స్ప్రే చేయవలెను, ట్రైకోడెర్మా ఒక కేజీ, వేప పిండి పది కేజీలు , పశువుల ఎరువు 90 కేజీలు, బెల్లం సరిపడనంత మిశ్రమాన్ని కలిపి పది రోజులు తర్వాత చెట్టుకు 10 కేజీలు అందించాలని, అలాగే శంకు తెగులు నివారణకు సిట్రసిస్ స్పెషల్ ఐదు గ్రాములు 1 %శ్రీ% నీటికి కల్పిస్తే చేయడంవల్ల ఉపయోగం అని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారికే రామలక్ష్మమ్మ, ఉద్యాన శాఖ అధికారిని ఉమాదేవి , వీహెచ్ఏ రవికుమార్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# తెలుగు గంగ డిస్ట్రిబ్యూటర్ కమిటీ, 6 ఉపాధ్యక్షులుగా ముల్లా రజాక్

**రుద్రవరం డిసెంబర్ 17 సూర్య న్యూస్** మండలం లో తెలుగు గంగ ఆయకట్టు నీటి సంఘాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ,6 ఉపాధ్యక్షులుగా ముళ్ళ రజాక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



మంగళవారం నిర్వహించిన తెలుగు గంగ ఆయకట్టు రైతుల నీటి సంఘాల డిస్ట్రిబ్యూటర్,6 నిర్వహించిన ఎన్నికల లో అధ్యక్షులుగా సగలి నిర్మలాదేవి, ఉపాధ్యక్షులుగా ముళ్ళ రజాక్ లు ఎన్నికయ్యారు. వీరికి అధికారులు ఎంపిక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఎల్వీ రంగయ్య, కార్యదర్శి అల్లడి చంద్రశేఖర్ టిడిపి నాయకుడు రామనాథరెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడానికె రెవెన్యూ సదస్సులు : తాసిల్దార్ జనార్దన్ రాజు

**ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తా మాజీ సర్పంచ్ గురుమూర్తి**

**చిన్న గొట్టిగల్ డిసెంబర్ 17 సూర్య న్యూస్** ప్రజా సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తాసిల్దార్ జనార్ధన్ రాజు తెలిపారు. మంగళవారం నెల్లుట్లవారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జనార్ధన్ రోజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ముఖ్యంగా పాసుబుక్కులు రేషన్ కార్డులు స్థలాలు కొటేషన్ భూ సమస్యలపై అర్జీలు స్వీకరించామని తెలిపారు. మాజీ సర్పంచ్ గురుమూర్తి మాట్లాడుతూ ప్రజలు రేవును సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా రైతులు తమ సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానకిరామ్ సర్వేర్ కేశవులు, రహంతుల్లా, వీఆర్వో చలపతి, టిడిపి పార్టీ నాయకులు అమరనాథరెడ్డి మురళి హనుమంత రెడ్డి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# రెవెన్యూ సదస్సులను... పరిశీలించిన ఆర్డిఓ వంశీకృష్ణ

**కొడవలూరు అక్టోబర్ 17 సూర్య న్యూస్ :** కావలి ఆర్డిఓ వంశీకృష్ణ మంగళవారం నాడు కొడవలూరు మండలం గండవరం లో నిర్వహించిన రెవెన్యూ సదస్సును పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో జరిగిన పొరపాట్లను ఈ రెవెన్యూ సదస్సులు ద్వారా రైతులకు సరి చేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులకు వచ్చిన అర్జీలను ఆయన పరిశీలించారు. మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు కు వీడియో అర్జీలు వచ్చినట్లు కొడవలూరు తాసిల్దార్ స్ఫూర్తి రెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సు మొత్తం ఏడు అర్జీలు వచ్చాయన్నారు. గండవరంలో ఐదు గొట్లపాలెంలో రెండు అర్జీలు వచ్చాయన్నారు. సర్వే నెంబర్లు మార్పు పొలం విస్తీర్ణంలో మార్పు నోషనల్ ఖాతా మార్పు తదితరసమస్యలపై అర్జీలు వచ్చాయని ఆమె తెలిపారు. త్వరలో ఈ అర్జీలను పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేలు శ్రీలత, విఆర్ఓ, విలేజ్ సర్వేరు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పి సి సి అధ్యక్షురాలు వై.యస్.షర్మిల జన్మదినం వేడుకలు

**హిందూపురం డిసెంబర్ 17 సూర్య న్యూస్** కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వై. యస్. షర్మిల జన్మదినం సందర్భంగా డిసిసి అధ్యక్షులు యం.యచ్.ఇనయతుల్లా , హిందూపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ యం.ఇ. కిపాయతుల్లా ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మ దినం వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఇనాయతుల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆచితూచి ఆంద్ర ప్రదేశ్ రాష్ట్రానికి ధీటైన నాయకురాలిని పిసిసి అధ్యక్షురాలుగా నియమించడం తెలుగు ప్రజల అదృష్టం అన్నారు. రాబోవు కాలంలో ఆంధ్ర ప్రదేశ్ లో షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పాలన తథ్యం అని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం కో–ఆర్డినేటర్ కిఫాయతుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు త్రాగునీరు అందించే ప్రక్రియలో ఎటువంటి
# అంతరాయం కలగకూడదు

**- ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**హొళగుంద డిసెంబర్17 సూర్య న్యూస్:** ప్రజలకు త్రాగునీరు అందించే ప్రక్రియలో ఎటువంటి అంతరాయం కలగకూడదని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు.





మంగళవారం హొళగుంద మండలం సమ్మతగేరి గ్రామంలో ఉన్న త్రాగు నీటి సంబంధించిన సి. పి. డబ్ల్యూ.ఎస్ హెడ్ వర్క్స్ సంబంధించిన నీటి ట్యాంకు స్థల ప్రదేశాలను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హొళగుంద మండలం సమ్మెతగేరి సి. పి. డబ్ల్యూ.ఎస్ పరిధిలో ఉన్న సమ్మెతగేరి, ఏం. ఏం. గుంది, ఎల్లార్తి, బి.జి.హాళ్లి, పెద్ద హ్యాట , చిన్న హ్యాట, కోగిళతోట గ్రామాలలో త్రాగునీటి పంపిణి ప్రక్రియలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలలో పర్యవేక్షణ చేయాలన్నారు. ముఖ్యంగా ఏదైనా అడ్మినిస్ట్రేషన్ సంబంధించిన సమస్యలు ఉంటే ఉన్నతాధికారులతో నివృత్తి చేసుకొని సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. అనంతరం పెద్ద హ్యాట, ఎల్లార్తి గ్రామాల్లో పర్యటించి గ్రామ ప్రజలతో త్రాగు నీటి సమస్యలపై ప్రజలు పడుతున్న ఇబ్బందులను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏ ఒక్కరు కూడా తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లే వాటిని వెంటనే పరిష్కరించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ, తాసిల్దార్ సతీష్, డిప్యూటీ ఇంజనీర్ మల్లికార్జున, ఏ.ఈ రామనీల, చేతన్ ప్రియ , వీఆర్వో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం పై రైతులకు
# అవగాహన సదస్సు

**డిఆర్సి వేణుగోపాలరావు**

**చిన్న గొట్టిగల్లు డిసెంబర్ 17 సూర్య న్యూస్** పొలం పిలుస్తుంది కార్యక్రమం పై రైతులకు అవగాహన కార్యక్రమం డిఆర్సి వేణుగోపాలరావు అగ్రికల్చర్ ఆధ్వర్యంలో పొలం




పిలుస్తుంది కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పించారు. చిన్న గొట్టిగల్లు మండలం దీన్ దార్ పల్లి గ్రామపంచాయతీ నందు మంగళవారం పొలం పిలిచింది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్సి వేణుగోపాలరావు మాట్లాడుతూ రైతులు వరి పంట సాగు చేయు రైతులు నారుమడిలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వరిలో కొత్త రకాల వంగడాల గురించి రైతులకు తెలిపారు. అంతేకాకుండా వరిలో పాటించవలసిన యజమాని పద్ధతులపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా వేరుశనగ పంట సాగులో తీసుకోవలసిన సాగు పద్ధతుల లో కలుపు తీసే వారూ ఎకరాకు 200 కేజీలు చిప్పం వేసుకోవాల్సిందిగా తెలిపారు. అంతేకాకుండా పోసార పరీక్షల కారణంగా పంట మంచి దిగుడు ఇస్తుందని తెలిపారు. అంతేకాకుండా మామిడి పంట ఉన్న రైతులు ఎకరాకు 1750 రూపాయలు వరి పంటకు 630 రూపాయలు డిసెంబర్ 31 లోగా సిఎస్సి సెంటర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు శ్రీనివాసులు వ్యవసాయ డిజిటల్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 1214 మెమోను రద్దు చేసి సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**పెండింగ్లో ఉన్న క్లెయిమ్లకు నిధులు విడుదల చేయాలి ...సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్**

**గోరంట్ల డిసెంబర్ 17 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలోని కూరగాయల సంత మార్కెట్ నందు మంగళవారం భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ స్థానిక సిఐ బోయ శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు సుదీర్ఘ పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసి, కార్మికులకు సంక్షేమ పథకాలు అందకుండా 1214 మెమోను తీసుకురావడం బాధాకరమన్నారు. ప్రధానంగా నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో పెళ్ళికి, కాన్పుకు, అంగవైకల్యానికి, సహజ మరణం, ప్రమాద మరణం, అన్ రిజిస్టర్డు మరణాల అంత్యక్రియలకు సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహాయం అందేది, అయితే పై మోమో వల్ల 5 సం లలో ఒక్క కార్మికునికీ న్యాయం జరగలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగం నిర్మాణ రంగానిదే ఇలాంటి రంగానికి ప్రధాన వనరు అయిన ఇసుకను పేద, మధ్య తరగతి ప్రజలకు అందని ద్రాక్షలా ధరను పెంచడం, ముడి సరుకుల ధరల విషయంలో ప్రభుత్వ వైఫల్యం వల్ల నిర్మాణ రంగం కుదేలైంది. గడచిన 5 సం?లలో కార్మికులు అనేక కార్యక్రమాలు, పోరాటాలు నిర్వహించిన సందర్భంలో తెలుగుదేశం పార్టీ, జనసేన





పార్టీల ప్రధాన నాయకత్వం అనేక బహిరంగ సభలలో ఇసుకను ఉచితంగా ఇస్తాం, ముడిసరుకుల ధరలను నియంత్రిస్తామని, సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, సంక్షేమ పథకాలను కొనసాగించడమే కాకుండా గత 5 సం?ల పెండింగ్ క్లెయిమ్లకు నిదులు మంజూరు చేస్తామని, గత ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నుండి పక్కదారి పట్టించిన రూ.1281 కోట్లను తిరిగి వెల్ఫేర్ బోర్డుకు చెల్లించి, నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపుతామని కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు, అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ రాష్ట్ర కార్మిక సంఘాల తరుపున విజ్ఞప్తులు, వినతులు చేసినా ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదన్నారు. మా న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున మా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే గోరంట్ల సీఐ బోయ శేఖర్ మాట్లాడుతూ మండలంలోని నిర్మాణ కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకూడదని భవన నిర్మాణ కార్మికులకు మా డిపార్ట్మెంట్ ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, కోశాధికారి ముత్యాలు, నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు స్వర్ణలత పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి
# రెవెన్యూ సదస్సు

**తహశీల్దార్ గోవిద్ సింగ్**

**ఆలూరు డిసెంబర్ 17 సూర్య న్యూస్:** గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కరించడానికి, ప్రభుత్వం రెవిన్యూ సదస్సు లు నిర్వహించిందని తహశీల్దార్, గోవింద్ సింగ్ అన్నారు. మంగళవారం ఆలూరు మండలంలోని కురుకుంద గ్రామ సచివాలయం లో మండల రెవెన్యూ అధికారులు సదస్సును నిర్వహించారు భూముల కొలతలు పట్టాదారుల పాసు బుక్కులు ఆన్లైన్లో భూములు ఎక్కించుకొనుట భూ సర్వేలు తదితర వాటిపై అర్జీలను రైతుల వద్ద నుంచి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో గోవింద్ సింగ్ మాట్లాడుతూ రైతులు ఇచ్చిన అర్జీలను ఆన్లైన్లో ఎక్కించి త్వరగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున గౌడ్ మండల సర్వయర్ అరుణ జ్యోతి, విఅర్ఒ లు రవి,రామకృష్ణ గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.




## బిసీ హాస్టళ్ లోని సమస్యల
# పరిష్కారానికి కృషి చేస్తాం

**సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ ను కోరిన మంత్రాలయం సీఐ రామంజులు**

**స్పందించిన బిసీ వెల్ఫేర్ జిల్లా అధికారిణి:వెంకటలక్ష్మమ్మ**

**మంత్రాలయం 17 డిసెంబర్ సూర్య న్యూస్** మండల కేంద్రంలోని బిసీ హాస్టల్ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రాలయం సీఐ రామంజులు ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ ని కోరారు. ఇందుకు స్పందించిన ఆదోని సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా బిసీ వెల్ఫేర్ అధికారిణి వెంకటలక్ష్మమ్మ మంగళవారం సాయంత్రం మంత్రాలయం బిసీ హాస్టల్ ను సందర్శించారు. ముందుగా హాస్టళ్ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి సమస్య, మెనూ అమలు విధానం, లైటింగ్, ట్యూటర్ ను నియమించాలని ఆమె దృష్టికి తీసుకుని వెళ్లారు. వెంటనే మోటారు కు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా చేయించారు. మిగతా సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు అర్బన్ అసిస్టెంట్ వెల్ఫేర్ అధికారి ఆంజనేయులు, ఈవో నాగరాజు తదితరులు ఉన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలను పాటించండి

**మచిలీపట్నం డిసెంబర్ 17 సూర్య న్యూస్ :** మచిలీపట్నం ప్రధాన కూడళ్ళు కోనేరు సెంటర్, నాయుడు బట్టి సెంటర్లలో కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధర్ ఆదేశాల మేరకు మచిలీపట్నం డి.ఎస్.పి అబ్దుల్ సుభాని పర్యవేక్షణలో ట్రాఫిక్ రూల్స్ మరియు పరిమితికి మించి ప్రయాణికులు ఆటోలలో ప్రయాణించవద్దని అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని బందరు ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వరరావు ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు. స్కూలు కాలేజీలకు ప్రయాణికులను చేరవేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ఆటోడ్రైవర్లకు వివరించారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణిస్తే అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణం చేయవలెనని అవగాహన కల్పించారు. స్కూలు కాలేజీ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిరంతరం ట్రాఫిక్ పోలీసులతో పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.



# డాక్టర్ నాకరి చిత్రపటానికి పూలమాలలు


**దేవరపల్లి డిసెంబర్ 17సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు నకారాలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని విశ్రాంతి ఉద్యోగులకు పెన్షన్ సదుపాయం కల్పించడా నికి ఆయన చేసిన సేవలు పెన్షనర్స్ గుర్తుంచుకుంటారని అన్నారు విశ్రాంతి ఉద్యోగులకు దారి చూపి వారి కుటుంబాలలో వెలుగు నింపారని దేవరపల్లి మండల ప్రభుత్వ విశ్రాంతి



ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పప్పు వెంకట రామారావు విశ్రాంతి ఉద్యోగి వెలిచెర్ల సూర్యనారాయణలు స్పష్టం చేశారు దేవరపల్లిలో మంగళవారంనాడు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో మంగళవారంనాడు పెన్షనర్స్ డే సందర్భంగా పెన్షనర్లకు ఆరాధ్య దైవం డాక్టర్ డీకే నకారి చత్రపటానికి పూలమాలు చేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగులకు క్రమం తప్పకుండా నెలవారి పెన్షన్లు కోసం ఆయన చేసిన సేవలు ప్రతి విశ్రాంతి ఉద్యోగి గుర్తించుకోవాలని పిలుపునిచ్చారు సింహాద్రి నాగేశ్వరరావు రత్నకుమారి దంపతులు వెలిచెర్ల సూర్యనారాయణలను విశ్రాంతి ఉద్యోగులు ఘనంగా సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం నేతలు పప్పు వెంకట రామారావు యలమాటి సత్యనారాయణ సింహం ఎస్కే సయ్యద్ ఆలీ పద్మజ మహేశ్వర ఆచార్యులు మామిడిపల్లి వీరస్వామి విష్ణుభట్ల రామారావు వంకాయల సత్యనారాయణ పుట్ట వీర వెంకట సత్యనారాయణ కేసిరాజు సీతారామయ్య మండలంలోని పెన్షనర్స్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


# విరాళం అందజేస్తున్న - బండి కిట్టప్ప


**రాయదుర్గం డిసెంబర్17 సూర్య న్యూస్** బండి క్రిష్టప్ప అన్న సంతర్పణకు విరాళం వితరణ చేశారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని అధ్యక్షుల వారి నివాసంలో ఆ సేవాసమితి ఉపాధ్యక్షుడు మలకన్న, మిత్రుడు భీమరాజులు పలువురు సభ్యులతో కలసి రూ. 5100లు విరాళం అందజేశారు. రాయదుర్గం మండలం చదం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మించిన యేసు కృపా మందిరం ఈ నెల 20న ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఏసు కృపా సభ్యులు సింగర్ హరికృష్ణ, భూపతి, సతీష్ డేనియల్ లు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి దృష్టికి తీసుకెళ్లారు. ఏసు కృపా మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా హాజరైన భక్తులకు భోజన సౌకర్యం కల్పించాల్సి ఉందని సభ్యులు ఆయనకు తెలిపారు. అందుకు సమ్మతించిన ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరపున అన్న సంతర్పణ కార్యక్రమం కు విరాళం ఇచ్చేందుకు అంగీకరించి యేసు కృపా మందిరం సభ్యులకు విరాళం వితరణ చేశారు.



# డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్గా మిక్కిలినేని వెంకట శివప్రసాద్


**హొళగుంద డిసెంబర్ 17 సూర్య న్యూస్:** సాగునీటి సంఘం ఎన్నికలలో భాగంగా మంగళవారం ఉదయం మండల కేంద్రం హొళగుంద మండల అభివృద్ధి అధికారి కార్యాలయం నందు జరిగిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా ఎల్ఎల్సీ దిగువ కాలువ హొళగుంద సెక్షన్ 4 అధ్యక్షునిగా ఎన్నికైన మిక్కిలినేని వెంకట శివప్రసాద్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ 1 చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శైలేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసి 1 పరిధిలోని హాలహర్వి మండలం జే,హొసళ్ళి, బల్లూరు, హొళగుంద 1,2 గజ్జహళ్లి,ఆదోని మండలం సంతేకుడ్లూరు, పెద్ద హరివాణం, కౌతాళం మండలం రౌడూరు గ్రామాల టీసీ అధ్యక్షులకు ఎన్నికలు నిర్వహించగా మిక్కిలిని శివప్రసాద్ ను, చైర్మన్గా, గూళ్యం గ్రామానికి చెందిన పూజారి మల్లన్న వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్గా ఎన్నికైన వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ ఆయకట్టు రైతాంగానికి ఆదుకునేందుకు అహర్నిశలుగా కృషి చేస్తానని నాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన రైతాంగానికి రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ ఈశ్వర్,తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ వీరభద్ర గౌడ తనయుడు గిరి మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ, బాబి,మండల కన్వీనర్ తుంబలం తిప్పయ్య, సీనియర్ నాయకులు పంపాపతి, ఊళురు కాడ సిద్ధప్ప, మురళీధర్, అబ్దుల్ సుభాన్, డి ఎస్ భాషా, తోక వెంకటేష్, ఆదోని టిడిపి నాయకులు సతీష్, గోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఏపీ రాష్ట్ర బోర్డు చైర్మన్ ను కలిసిన
# ఎల్లార్తి మల్లికార్జున

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 17 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్గా విజయవాడలో మంగళవారం బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ అజీజ్ ను మంగళవారం



ఎల్లార్తి సీనియర్ నాయకుడు మల్లికార్జున కలిశారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్గా ఎన్నికైనందున శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎల్ఆర్పి షేక్షావలి శేషావలి దర్గాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయనను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ల్ అజీజ్ త్వరలోనే ఎల్లార్తి షేక్షావలి శేషావలి దర్గాలను సందర్శించి అక్కడి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జరిపి మహబూబ్ బాషా, ఎళ్ళార్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వనవాసీ విద్యార్థులకు రగ్గుల పంపిణీ

**చర్ల డిసెంబర్ 17 సూర్య న్యూస్ :** చింతలపూడి రామకృష్ణ – లక్ష్మి దంపతుల మనవడు హైదరాబాద్ వాసి శిరికోటి ఉపేందర్ – రవళిక దంపతుల ద్వితీయ వివాహ



వార్షికోత్సవం సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ విద్యార్థులకు రగ్గులను పంపిణీ చేసారు. మంగళవారం స్దానిక వనవాసీ నిలయంలో జరిగిన కార్యక్రమంలో రామకృష్ణ దంపతులు విద్యార్థులకు రగ్గులను అందచేసారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడారు. క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్దితికి చేరుకోవాలన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమ శిక్షణ తమను ఎంతో ఆకట్టుకున్నదని అన్నారు. వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ విద్యార్థులకు రగ్గులను అందచేసిన ఉపేందర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిలయ కమిటీ సభ్యులు గొంది శోభన్ బాబు, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్ బాబు, గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ
# సుస్తిరాభివృద్ధి ప్రణాళిక" పై శిక్షణా

**శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ**

**తూర్పుగోదావరి/ రాజానగరం డిసెంబర్ 17 సూర్య న్యూస్:** ప్రజా పరిషత్ కార్యాలయము నందు సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులకు మరియు ఇతర





రాజానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులకు మరియు ఇతర సచివాలయ సిబ్బందికి "గ్రామ పంచాయతీ సుస్తిరాభివృద్ధి ప్రణాళిక" పై శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ గ్రామాలు సుస్తిరాభివృద్ధి చెందాలంటే రోడ్లు, డ్రైనేజిలు, మంచినీటి సమస్య, విద్యుత్ సమస్య లాంటి వాటిని పరిష్కరించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుని అభివృద్ధికి తోడ్పడాలని అందరికీ సూచించడం జరిగింది గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఎంతగానో కృషిచేస్తున్నారని పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ పునర్వైభవం తీసుకువస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పటి వరకు
# 2.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**రైతుల ఖాతాకు 488 కోట్లు జమ**

**జిల్లాలో ఇప్పటి వరకు 94 శాతం పంటలు కోతలు పూర్తి ..జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు**



**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 17సూర్య న్యూస్:** ప్రస్తుత 2024–25 ఖరీఫ్ సీజన్లో జిల్లాకు నిర్దేశించిన 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంలో 2 లక్షల 32 వేల ధాన్యం సేకరణ చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేసారు.ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 221 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ఇప్పటికీ 29,101 మంది రైతుల నుంచి 2.32 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ చేసి, రూ.488 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లో సొమ్ము జమ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకూ సాగు విస్తీర్ణం లో 94 శాతం పంటలు కోతలు పూర్తి అయినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలియ చేశారు.

# పుష్కర కాలువ చైర్మన్ ను సత్కరించిన ఎమ్మెల్యే బత్తుల





**తూర్పుగోదావరి / రాజానగరం డిసెంబర్ 17 సూర్య న్యూస్:** పుష్కర కాలువ డి సి చైర్మన్ గా నియమితులైన అడబాల వీరవెంకట సత్యనారాయణ (బాబీ) ని వారి సతీమణి ప్రశాంతి శాలువాతో సత్కరించి సుభాకాంక్షలు తెలియజేసిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదాం

**యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు పిలుపు**

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 17 సూర్య న్యూస్** పెన్షనర్స్ డే సందర్భంగా కాకినాడ యుటిఎఫ్ హోమ్ నందు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కే రమణ మూర్తి అధ్యక్షతన పెన్షనర్స్ డే జరిగినది. తొలిత డిఎస్ నకారా చిత్రపటానికి అధ్యక్షులు రమణమూర్తి రామదాసు, ఎంవి రమణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర మరియు ఈపీఎస్ 95 పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మరియు పెన్షనర్ల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎనిమిదవ పిఆర్సి ప్రకటించకుండా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పి.ఆర్.సి ప్రకటించకుండా కుంటి సాకులు చెబుతున్నాయి అన్నారు. వెంటనే పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 2019 నుండి బకాయి ఉన్న 20వేల కోట్ల రూపాయలు బిల్లులు వెంటనే పరిష్కరించి చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లుకు బ్యాంకులకు బకాయి ఉన్న 12 లక్షల కోట్ల రూపాయలు అప్పులు మాఫీ చేసి ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ మంజూరు చేయమంటే నిధులు లేమి పేరుతో కుంటి సాకులు చెబుతుంది అన్నారు. యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చక్రవర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలతో పాటు పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ మీతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. సీనియర్ నాయకులు రాందాస్ మాట్లాడుతూ 2014 నుండి మోడీ ప్రభుత్వం కనీస





పెన్షన్ చెల్లించకుండా కుంటి సాకులు చెబుతూ నిధులు లేవని చెబుతుంది. వెంటనే ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ 9000 మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు పెంకె వెంకటరమణ మాట్లాడుతూ పెన్షనర్లు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు చాలా దుర్మార్గమైన వైఖరి అవలంబిస్తున్నాయి వాటిని తిప్పి కొట్టాలంటే పెన్షనర్లు అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా పోస్టల్ అండ్ ఆర్ ఎం ఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి తురగా సూర్యారావు మాట్లాడుతూ పోస్టల్ పెన్షనర్లకు పెన్షన్ రివైజ్ చేయాలని అలాగే సిజిహెచ్ఎస్ అమలు అధికారిని విజయవాడలో నియమించాలని, వెల్నెస్ సెంటర్ ని కాకినాడలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ పెన్షనర్స్ సంఘం నాయకులు జోగా అప్పారావు ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ ఆర్ పి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్తిరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 78 లక్షల మంది ఈపీఎఫ్ పెన్షనర్లు ఉన్నారని ఇందులో 35 లక్షల మందికి కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు కూడా చెల్లింప బడతాలేదని, వీరందరికీ కనీస పెన్షన్ 9000 చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే పెండింగ్ లో ఉన్న హయ్యర్ పెన్షన్ దరఖాస్తులను వెంటనే పరిష్కారం చేసి హయ్యర్ పెన్షన్ అమలు జరపాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లకు 12వ పిఆర్సి ని అమలు చేసి 30%ఐ. ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై త్వరలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లతో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సీనియర్ పెన్షనర్లు బిహెచ్ఎస్ఆర్ ఆంజనేయులు, నారాయణరావు, సువర్ణ రాజులకు శాలువ, పూలమాలవేసి సత్కరించడం జరిగింది. యుఎస్ఎన్ రెడ్డి వందన సమర్పణ చేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సంఘం కోశాధికారి సిహెచ్ రామారావు,కర్రి బాబూరావు, జార్జి భర్న్ బస్, వీరభద్రరావు, బొజ్జ అశోక్, గొర్తి రామకృష్ణ, బుర్ర సత్యనారాయణ, శ్రీనివాసు, పరమహంస, మొదలైన వారు 50 మంది వరకు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుకు రెండు అర్జీలు

**విడవలూరు అక్టోబర్ 17 సూర్య న్యూస్ :** విడవలూరు మండలం ముదివర్తి రెవెన్యూ గ్రామం అన్నారెడ్డి పాలెం సచివాలయంలో మంగళవారం నాడు నిర్వహించిన రెవెన్యూ




సదస్సుకు రెండు అర్జీలు వచ్చినట్లు విడవలూరు తాసిల్దార్ చంద్రశేఖర్ చెప్పారు. నోషనల్ ఖాతా నెంబర్ మార్పు కొరకు ఒక అర్జీ, భూ విస్తీర్ణం మార్పు కొరకు ఒక అర్జీ వచ్చినట్లు ఆయన తెలిపారు. రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండటంతో రెవెన్యూ సదస్సులను రైతులుసద్వినియోగంచేసుకోలేకపోతున్నారన్నారు. నేడు పార్లపల్లి లో రెవెన్యూ సదస్సు విడవలూరు మండలం పార్లపల్లి రెవెన్యూ గ్రామంలో బుధవారం నాడు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ చంద్రశేఖర్ చెప్పారు. ఈ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ధ్యానంతో ఆరోగ్య వంతమైన జీవనం

**మానసిక ప్రశాంతతకు ధ్యానం ఉపయోగపడుతుంది:ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 17 సూర్య న్యూస్** మానసిక, ఆర్థిక ఒత్తిడిలను ఆందోళనలను తగ్గించుకోవడంలో ధ్యానం తో మంచి ఫలితాలు వస్తాయని శాసనసభ్యులు శ్రీరాం




రాజగోపాల్ తాతయ్య అన్నారు. మంగళవారం జగ్గయ్యపేట పట్టణము లోని మినీ బైపాస్ రోడ్ లోని ధ్యాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తాతయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరూ ఏదో ఒక విషయంలో ఒత్తిడికి గురవటం సహజంగా మారిందన్నారు.కొందరు ఆర్థికంగానూ మరికొందరు అనారోగ్యంగాను మరికొందరు ఆందోళనలతో పనికి సంబంధించిన, ఉద్యోగాలకు సంబంధించి ఒత్తిడికి గురవుతున్నారు అన్నారు. వీటికి పరిష్కారంగా ప్రశాంత వాతావరణంలో ధ్యానం చేయటం వల్ల మంచి ఫలితాలు వస్తాయని పెద్దలు తెలియజేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నదాంట్లో సంతృప్తి చెందితే ఆరోగ్యకరమైన జీవనం లభిస్తుంది అని అన్నారు. మానసిక ప్రశాంతతకు ధ్యానం యోగ మెడిటేషన్ వంటివి ఉపయోగపడతాయన్నారు.

## తపుడు సర్వే నంబర్లు సృష్టించిన వారిపై
# చర్యలు తీసుకోవాలి

**మాహిళ రైతు ఆవేదన..!**

**హలహర్వి డిసెంబర్ 17 సూర్య న్యూస్:** తప్పుడు సర్వే నంబర్లు సృష్టించిన విఆర్ఓపై చర్యలు తీసుకోవాలని సిరిగపురం గ్రామానికి చెందిన రైతు మహిళ సులోచన తహశీల్దార్ నజ్మాబానుకు మంగళవారము చింతకుంట గ్రామంలో రెవెన్యూ సదస్సులో వినతి పత్రం



న మర్పించారు. వివరాలు కెళ్తే హలహర్వి మండలం సిరగపురం గ్రామానికి చేందిన సులోచన భర్త వన్నూరు స్వామి 3/%ఓ% సర్వే నెంబర్లో తేదీ 18-02-2020 వరకు మూడు ఎకరాల పోలం ఆన్లైన్లో ఉంది.ఆరు నెలలోపు తర్వాత ఆన్లైన్లో చెక్ చేసుకుంటే తేదీ 20 -08-2020 న ఎలాంటి ఆధారాలు లేకుండా సబ్ డివిజన్ చేసి 3/%ఓ1ఎ% తప్పుడు సర్వే నంబర్ను సృష్టించారని ఆరోపించారు.నా 3/ %ఓ% సర్వే నెంబర్లు మూడో ఎకరాల ఉండే పోలాన్ని 1.02 సెంట్లు మాత్రమే ఆన్లైన్లో చూపిస్తుందని,మిగతా 1.98 సెంట్లు ఆన్లైన్లో చూపించడం లేదని మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేసింది.3/%ఓ% సర్వే నెంబర్లను లోని అదనంగా 1.98 సెంట్లు పోలం ఆన్లైన్లో ఎక్కించాలని కోరారు.తహశీల్దార్ నజ్మాబాను స్పందించి పూర్తి విచారణ చేసి రెవెన్యూ సదస్సులు ద్వారా మి సమస్యకు న్యాయం జరిగేలా చేస్తాం అన్నారు.ప్రతి ఒక్కరూ గ్రామంలో రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యలను పరిష్కారం చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మహేష్ కుమార్ గౌడ్,మండలం సర్వేయర్ మంజు భార్గవి,సర్వేయర్ రోజు,విఆర్ఓ లు రాఘవేంద్ర స్వామి,లింగప్ప,రమేష్,సతీష్ గౌడ్ ,వీరేష,టిడిపి నాయకులు వన్నూరు వలి,ఆలూరు రవి,జనసెన మండలం కన్వీనర్ చంద్ర ఎన్డీయే కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తా

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వి.లక్ష్మణ్**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 17 సూర్య న్యూస్** మానవ హక్కులపై నిరంతరం కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గా వీ.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఆయన



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనంతపురం, సత్యసాయి జిల్లా జోనల్ ప్రెసిడెంట్ గా ఉన్న తనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా ఎన్నుకున్నందుకు సీఈవో తూము రామచంద్ర నాయుడు, జాతీయ వైస్ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.ఎస్ కృష్ణారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రంలో మానవ హక్కుల కోసం ఆర్నిశలు కృషి చేస్తానని తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా తనకు అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ముస్లింల మనోభావాలు దెబ్బతినే విధంగా...
# మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆందోళన..!

**మసీదు షాపులకు తాళాలు వేస్తామంటూ మున్సిపల్ అధికారులు దౌర్జన్యం..!... నోటీసులు ఇవ్వకుండానే షాపులకు తాళాలు వేస్తారా**

**రాజమహేంద్రవరం (సిటీ ) డిసెంబర్ 17సూర్య న్యూస్** ముందస్తు ఏ విధమైన నోటీసులు ఇవ్వకుండా మసీదు షాపులకు తాళాలు వేస్తామంటూ మున్సిపల్ అధికారులు వ్యవహరించిన తీరు పలువురు తప్పు పడుతున్నారు. రాజమహేంద్రవరం జాంపేట లభా బిన్ లైన్ మసీద్, షాప్ లకు మునిసిపల్ టాక్స్ కట్టాలని మున్సిపల్ రెవన్యూ ఆఫీసర్ కృష్ణ బెదిరించారని లాభాబిన్ లైన్ మసీద్ అధ్యక్షులు హాబీ బుల్లా ఖాన్ , మైనార్టీ నాయకులు లాల్ ఖాన్ డిల్లు తెలిపారు. 2002 లో మున్సిపల్ టాక్స్ రూ 3 లక్షల రూపాయలు చెల్లించామని తెలిపారు. ప్రస్తుతం రూ 13 లక్షలు మున్సిపల్ టాక్స్ చెల్లించాలని లేకుంటే షాపులకు తాళాలు వేస్తామని మున్సిపల్ అధికారులు తాళాలు తీసుకువచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. చెల్లించవలసిన సొమ్ము కంటే వడ్డీల మీద వడ్డీలు వేసి నోటీసులు ఇవ్వకుండా, మున్సిపల్ అధికారులు కనీసం పేర్లు చెప్పకుండా మేడలో ఐడి కార్డు లేకుండా వచ్చి ఆడవారి తో షాప్ లకు తాళాలు వెయ్యడం బాధ కరమని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 40 మంది తో వచ్చి ఆడవారి తో తాళాలు వేయించడం వెనక రాజకీయ దురుద్దేశం ఉందని అన్నారు. గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నాయకులకు జాంపేట ప్రాంతంలో తక్కువ ఓట్లు రావడంతో వైఎస్ఆర్సిపి పార్టీకి








చెందినవారుమని ముస్లింలపై ఆగ్రహంతో తమ షాపులకు తాళాలు వేసే విధంగా టిడిపి నాయకులు చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. షాపుల పళ్ళు చెల్లించేందుకు కనీసం గడువు ఇవ్వకుండా వెంటనే చెల్లించాలని లేకుంటే షాపులకు తాళం వేస్తామని హెచ్చరించి వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. షాపులకు తాళాలు వేయవద్దు వేడుకుంటే ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకి ఫోన్ చెయ్యండి అని అన్నారని తెలిపారు. ఈ సమస్యకు మేము కమిషనర్ ని కలవాలి కానీ వచ్చిన రెవెన్యూ మునిసిపల్ అధికారులు ఎమ్మెల్యే ని కాలవ మనడం రాజకీయ అనుమానాలకు దారి తీస్తుందని అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముస్లిం లను వేధింపులకు గురి చేయడం తగదని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు లాభాబిన్ లైన్ మసీద్ షాపుల వ్యవహారంలో మున్సిపల్ టాక్స్ చెల్లించేందుకు గడువు ఇవ్వాలని కోరారు. ముస్లిం మైనార్టీ ల పై కక్షపూరితంగా వ్యవహరిస్తే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్, ఇలియాస్, కరిముల్లా, మహమ్మద్ సలీం, ఎండి ముస్తాక్, వాసు, తదితరులు పాల్గొన్నారు.